RNI NO:TELTEL/ 2023/89546



# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక


## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326


రంగారెడ్డి | సంపుటి : 2 సంచిక : 232 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | ఆదివారం 15 డిసెంబర్ 2024 | వెల : 4/-

## దేశానికే ఆదర్శంగా
# కులగణన



- కాంగ్రెస్ ప్రభుత్వ గ్యారెంటీలు పేదలకే అందుతున్నాయ్
- కురుమలు అత్యంత నమ్మకస్తులని తాను ఎప్పుడూ చెబుతూ ఉంటా
- ఊళ్లో భూమి అమ్ముకోవాలంటే ముందు కురుమలకు అమ్ముకోవాలని చెబుతుంటా
- అమ్మలా ఉండే తెలంగాణ తల్లినే తెచ్చుకున్నాం
- ఆ విగ్రహం మన అమ్మకు, అక్కకు ప్రతిరూపం

హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న గ్యారెంటీలు పేదలకే అందుతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అమ్మలా ఉండే తెలంగాణ తల్లినే తెచ్చుకున్నామని అన్నారు.. ఆ విగ్రహం మన అమ్మకు, అక్కకు ప్రతిరూపమని పేర్కొన్నారు. దేశానికే ఆదర్శంగా కులగణన చేపడుతున్నామని వివరించారు. 98 శాతం కులగణన జరిగిందని వెల్లడించారు. హైదరాబాద్‌లోని కోకాపేట్‌లో కురుమ భవన ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ పాల్గొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కురుమల నిజాయితీని, గొప్పతనాన్ని ముఖ్యమంత్రి కొనియాడారు. కురుమలు అత్యంత నమ్మకస్తులని - మిగతా3లో



## దేశ ఐక్యతకు రాజ్యాంగమే ఆధారం

- దానిని దెబ్బతీసేందుకు విషబీజాలు: మోదీ
- భారత రాజ్యాంగానికి 75 ఏళ్లు పూర్తి
- ఇవి యావత్ దేశం గర్వపడే క్షణాలు: ప్రధాని మోదీ
- "దేశాభివృద్ధిలో మహిళల పాత్ర ఎనలేనిది
- మహిళలకు అన్ని రంగాల్లోనూ గౌరవం దక్కాలి
- ప్రజల మధ్య ఐకమత్యం దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది

## కేసీఆర్ పాలనలో హాస్టళ్లలో
# దుర్భర దయనీయ పరిస్థితులు

- సంక్షేమ పథకాల అమలుపై మంత్రి పొంగులేటి షాకింగ్ కామెంట్స్
- పిల్లలను పాత కోళ్ల ఫారం షెడ్లలో పాడుపడిన భవనాల్లో ఉంచారు
- సకల సదుపాయాలతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం జరుగుతోంది
- ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో కొన్ని అమలు చేయలేకపోయామని ఇది వాస్తవం
- కేసీఆర్ ప్రభుత్వ ఆర్థిక దోపిడీ కారణంగా సంక్షేమ పథకాలు అమలుకు కాస్త ఆలస్యమైంది



ఖమ్మం

కేసీఆర్ పాలనలో హాస్టళ్లలో దుర్భర దయనీయ పరిస్థితులు ఉన్నాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. పిల్లలను పాత కోళ్ల ఫారం షెడ్లలో పాడుపడిన భవనాల్లో ఉంచారని అన్నారు. సరైన భోజనం పెట్టలేదు దయనీయ స్థితిలో పేద పిల్లలు అవస్థలు పడ్డారని అన్నారు. ఈ పరిస్థితి చూసి చలించిన ముఖ్యమంత్రి- మిగతా3లో



## దేశంలో ఈ నాలుగు రాష్ట్రాల్లోనూ అత్యధిక రోడ్డు ప్రమాదాలు..!

- వెల్లడించిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ..!
- రోడ్డు ప్రమాదాల్లో ఏటా 1,78,000 మంది ప్రాణాలు కోల్పోతున్నారు
- వీరిలో 60 శాతం మంది 18-34 ఏళ్ల మధ్య వయస్కులే
- ప్రమాదాల సంఖ్య తగ్గింపు విషయాన్ని పక్కనపెడితే.. పెరిగిందన్న విషయం ఒప్పుకోవడంలో తనకు ఎలాంటి సందేహం లేదు
- ప్రమాదాల్లో ఇంత మంది చనిపోతున్నాయని చట్టానికి ఎవరూ పడడం లేదు

## కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం..
# గురుకుల విద్యార్థులకు శాపం

- మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు
- గురుకుల విద్యార్థులకు శాపంగా మారింది
- ప్రభుత్వ నిర్లక్ష్యం అభం, శుభం తెలియని గిరిజన బిడ్డకు శాపంగా మారింది
- తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగుల్చుతున్నది



హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం.. గురుకుల విద్యార్థులకు శాపంగా మారిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. వికారాబాద్ జిల్లా తాండూరు గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో అనారోగ్యం పాలై నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని లీలావతిని హరీశ్‌రావు పరామర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. వికారాబాద్ జిల్లా తాండూరు గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఈ నెల 10న కిచిడీ తిని 15 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. మంచి ఆసుపత్రికి పంపకుండా హాస్టల్‌లో ఉంచి - మిగతా3లో

## అప్పుడు సావర్కర్ అలా ఇప్పుడు బీజేపీ ఇలా

- రాజ్యాంగం విషయంలో వారి తీరు విద్రోహం'
- రాజ్యాంగం స్థానంలో మనుస్మృతి ఉండాలని వీడీ సావర్కర్ చెప్పారు
- బీజేపీ రాజ్యాంగాన్ని రక్షిస్తాననడం విద్రోహం
- లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ





## 'ఇబ్బందులు రాకుండా ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ

ఆ నియామకాల్లో మాదిగలకు ప్రాధాన్యం'

- ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ అనుకూలమన్న సీఎం రేవంత్ రెడ్డి
- గ్లోబల్‌మాదిగ డే -2024లో పాల్గొన్న సీఎం
- ఇబ్బందులు రాకుండా ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ

3

## చిత్తశుద్ధితో గురుకులాల
# ప్రక్షాళన

'ఇటీవలే గురుకులాల డైట్ ఛార్జీలు పెంచాం. గురుకులాల బాట కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాం. ప్రైవేటు స్కూళ్ల విద్యార్థులు గురుకులాల విద్యార్థుల కంటే ఎక్కువనే భావన ఉంది. గురుకులాలు అంటే బహుముఖ ప్రతిభకు కేంద్రాలు అనే గుర్తింపు తీసుకురావాలి. గురుకులాల వ్యవస్థను పీవీ నరసింహారావు హయాంలో తీసుకొచ్చారు. టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం ఒకప్పటి గురుకుల విద్యార్థే. మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి కూడా గురుకులాల విద్యార్థే. గురుకులాల విద్యార్థులు ఎందరో ఉన్నతస్థాయికి వెళ్లారు.' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా చిలుకూరులో గురుకుల పాఠశాలను సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు. అనంతరం గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో కామన్ డైట్‌ను ప్రారంభించారు.

3

- ప్రతి నెల 10లోపు విద్యా సంస్థలకు నిధులు'
- చిలుకూరులో గురుకుల పాఠశాలను సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి
- గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో కామన్ డైట్ ప్రారంభించిన సీఎం
- గురుకులాల ప్రక్షాళన కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది
- పదేళ్లుగా బీఆర్ఎస్ సర్కారు డైట్ ఛార్జీలు పెంచలేదు
- స్కిల్ వర్సిటీ దేశానికే ఆదర్శం
- ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్స్‌పై సీఎం రేవంత్ ప్రశంసలు

# దేశ ఐక్యతకు రాజ్యాంగమే ఆధారం

భారత రాజ్యాంగం ఎన్నో దేశాలకు స్ఫూర్తిగా నిలిచిందని ప్రధాని మోదీ అన్నారు. ఎందరో మహానుభావులు కలిసి మన రాజ్యాంగాన్ని రచించారని చెప్పారు. రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా లోక్‌సభలో నిర్వహించిన ప్రత్యేక చర్చలో మోదీ మాట్లాడారు. ప్రజాస్వామ్య పండుగను ఘనంగా నిర్వహించుకుంటున్నామని, ఇవి దేశం గర్వపడే క్షణాలని అన్నారు. "దేశాభివృద్ధిలో మహిళల పాత్ర ఎనలేనిది. దేశ అధ్యక్షురాలిగా ఆదివాసీ మహిళ ఎన్నికయ్యారు. మహిళలకు అన్ని రంగాల్లోనూ గౌరవం దక్కాలి. మన రాజ్యాంగం మహిళలకు అన్ని విధాలుగా అండగా నిలిచింది. దేశం అభివృద్ధి చెందాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారు. ఈ దేశాన్ని వికసిత్ భారత్‌గా మార్చాలి. ప్రజల మధ్య ఐకమత్యం దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది. భిన్నత్వంలో ఏకత్వం మనదేశ గొప్ప విధానం. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత స్వార్థపరుల వల్ల అనేక కష్టాలు పడ్డాం. బానిస మనస్తత్వంతో ఉన్నవాళ్లు దేశాభివృద్ధికి ఆటంకం కలిగించారు. దేశ ఐక్యతను దెబ్బతీసేందుకు కొందరు విషబీజాలు నాటారు" అని మోదీ అన్నారు.

ఉపాధిని వెతుక్కుంటూ పేదలు పలు ప్రాంతాలకు వెళ్తారని, పేదలకు ఇబ్బంది లేకుండా 'వన్ నేషన్ - వన్ రేషన్ కార్డ్' విధానాన్ని తీసుకొచ్చామని చెప్పారు. "పేదలు ఎక్కడున్నా రేషన్ సులువుగా తీసుకోలగాలి. ఆయుష్మాన్ కార్డు ద్వారా ఉచితంగా వైద్య చికిత్స అందిస్తున్నాం. డిజిటల్ ఇండియా దిశగా దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్నాం. మన రాజ్యాంగం అన్ని భాషలను గౌరవించింది. రాష్ట్రాల మాతృభాషల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టాం. మాతృభాషలో చదివిన పిల్లల్లో సమగ్ర వికాసం సాధ్యపడుతుంది" అని మోదీ అన్నారు.




**అంతా కాంగ్రెస్ వల్లే!**

"మన రాజ్యాంగ ఔన్నత్యాన్ని దెబ్బతీసేందుకు, రాజ్యాంగ నిర్మాతల కృషిని మట్టిపాలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నించింది. భిన్నత్వంలో ఏకత్వ భావనను ఆ పార్టీ అర్థం చేసుకోలేదు. రాజ్యాంగ శక్తి, ప్రజల ఆశీర్వాదం మాకున్నాయి. మా పరిపాలన చూసి ప్రజలు మూడు సార్లు మాకు అధికారం ఇచ్చారు. ఎన్ని కష్టాలు వచ్చినా రాజ్యాంగ పరిరక్షణకు ప్రజలు అండగా నిలిచారు. ఈ దేశాన్ని ఒకే కుటుంబం 55 ఏళ్లపాటు పాలించింది. ఆ కుటుంబం ఈ దేశానికి అనేక విధాలుగా నష్టం కలిగించింది. 1947 నుంచి 1952 వరకు ఎన్నికైన ప్రభుత్వం మనకు లేదు. ఆ సమయంలో ఆ కుటుంబం ఈ దేశానికి చేసిన నష్టం అంతా ఇంతా కాదు. రాజ్యాంగాన్ని ఖూనీ చేసేందుకు అనేక విధాలుగా ప్రయత్నించారు. రాజ్యాంగ మార్పుపై రాష్ట్రాల సీఎంలకు నెహ్రూ లేఖలు రాశారు. ఆయన తప్పు చేస్తున్నారని అప్పటి స్పీకర్ రాజేంద్ర ప్రసాద్ చెప్పారు. ఎంతోమంది పెద్దలు సలహాలు ఇచ్చినా నెహ్రూ వినలేదు. రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసేందుకు అనేకసార్లు ప్రయత్నించారు" అని మోదీ వ్యాఖ్యానించారు.

'రాజ్యాంగం 25 ఏళ్లు పూర్తి చేసుకున్నప్పుడు చిరిగిపోయింది. 1975లో ఎమర్జెన్సీ విధించి రాజ్యాంగం కల్పించిన హక్కులన్నింటినీ హరించారని, దేశాన్ని జైలుగా మార్చారని మోదీ ఆరోపించారు. 'రాజ్యాంగం 25 ఏళ్లు పూర్తి చేసుకున్నప్పుడు చిరిగిపోయింది. నాడు (1975లో) ఎమర్జెన్సీ విధించారు. రాజ్యాంగ హక్కులన్నీ హరించబడ్డాయి. దేశాన్ని జైలుగా మార్చారు' అని మోదీ మండిపడ్డారు. రాజ్యాంగాన్ని గాంధీ కుటుంబం అవమానించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యం గొంతు నొక్కిందని విమర్శించారు. ప్రజల మద్దతు లేకుండానే కాంగ్రెస్ పార్టీ దేశాన్ని పాలించిందని వ్యాఖ్యానించారు. దళిత నేత సీతారాం కేసరిని కాంగ్రెస్ పార్టీ అవమానించిందని, ఆయనను బాత్రూమ్‌లో బంధించిందని మోదీ గుర్తుచేశారు. కాంగ్రెస్ పాలకులు ఎమర్జెన్సీ విధించి వేల మందిని జైళ్లకు తరలించారని ఆరోపించారు. నెహ్రూ, ఇందిర, రాజీవ్ ముగ్గురూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీశారని విమర్శించారు. ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ ప్రజలను విభజించారని మండిపడ్డారు.

**ప్రజల హక్కులు హరించారు**

"ఆనాటి కాంగ్రెస్ నేతలు రాజ్యాంగానికి 75 సార్లు సవరణలు చేశారు. ఎమర్జెన్సీ విధించి ప్రజల హక్కులు హరించారు. వేలాది మందిని జైళ్లకు తరలించారు. కోర్టుల నోరు, పత్రికల గొంతు నొక్కేశారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల పదోన్నతిని కూడా అడ్డుకున్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం అనేక కుట్రలు పన్నారు. నెహ్రూ, ఇందిర, రాజీవ్ ముగ్గురూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీశారు. కీలక నిర్ణయాలు తీసుకునేది పార్టీ అధ్యక్షురాలు అని మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ అన్నారు. ఇదే కాంగ్రెస్ పాలన తీరుకు నిదర్శనం" అని మోదీ విమర్శలు గుప్పించారు.

**అందుకే మన దేశం ప్రజాస్వామ్యానికి మాత..**

'ప్రజల మధ్య ఐకమత్యం.. దేశాభివృద్ధిలో కీలక పాత్ర షోషిస్తోంది. భిన్నత్వంలో ఏకత్వం మనదేశ గొప్ప విధానం. బానిస మనస్తత్వంతో ఉన్నవాళ్లు దేశాభివృద్ధికి ఆటంకం కలిగించారు. కొందరు స్వార్థపరుల వల్ల అనేక కష్టాలు పడ్డాం. మన ఐక్యత దెబ్బతీసేందుకు కొందరు విషబీజాలు నాటారు. పేదలకు ఇబ్బంది లేకుండా వన్ నేషన్.. వన్ రేషన్ కార్డు తెచ్చాం.' అని ప్రధాని మోదీ అన్నారు.

భారత దేశంలో రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో రాజ్యాంగంపై ప్రత్యేక చర్చ చేపట్టారు. శుక్ర, శనివారాల్లో ఈ చర్చ కొనసాగింది. శనివారం సాయంత్రం ప్రధాని నరేంద్రమోదీ చర్చకు సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన భారతదేశ గతమెంతో ఘనమైనదని చెప్పారు. 75 ఏళ్ల రాజ్యాంగ యాత్ర ఓ గొప్ప ప్రయాణమని అన్నారు. మన రాజ్యాంగ నిర్మాతల దీర్ఘకాలిక దృక్పథం, సహకారంతో మనం ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. ఇది సంబురాలు జరుపుకోవాల్సిన క్షణమని ప్రధాని చెప్పారు. ఈ రాజ్యాంగ దినోత్సవంలో పాల్గొన్న వారందరికీ ఆయన అభినందనలు తెలిపారు. రాజ్యాంగ రూపకల్పన చేసిన రాజ్యాంగ నిర్మాతలతోపాటు దేశంలోని లక్షలాది మంది పౌరులకు తాను గౌరవపూర్వకంగా నమస్కరిస్తున్నానని అన్నారు. 1950లోనే భారతదేశం ప్రజాస్వామ్యం దేశం అవుతుందని నమ్మలేదని ప్రధాని వ్యాఖ్యానించారు. భారతదేశ ప్రజాస్వామ్యం, భారతదేశ గణతంత్రం గతం చాలా గొప్పదని ఆయన కొనియాడారు. దేశ ప్రజాస్వామ్యం ప్రపంచానికి స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. అందుకే భారతదేశాన్ని ఇప్పుడు ప్రజాస్వామ్య మాతగా పిలుస్తున్నారని చెప్పారు. మనది భారీ ప్రజాస్వామ్యం మాత్రమే కాదని, ప్రజాస్వామ్యానికి తల్లి కూడా అని ప్రధాని మోదీ అన్నారు.

# అప్పుడు సావర్కర్ అలా- ఇప్పుడు బీజేపీ ఇలా

రాజ్యాంగం స్థానంలో మనుస్మృతి ఉండాలని వీడీ సావర్కర్ చెబితే ఇప్పుడు బీజేపీ నేతలు రాజ్యాంగాన్ని రక్షిస్తామని అనడం విడ్డూరంగా ఉందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. రాజ్యాంగంపై లోక్‌సభలో జరుగుతున్న చర్చలో రాహుల్ పాల్గొన్నారు. రాజ్యాంగంలో అసలు భారతీయతే లేదనీ, దాని స్థానంలో మనుస్మృతి ఉండాలని ఆర్?ఎస్ఎస్, బీజేపీ సిద్ధాంతకర్త వీడీ సావర్కర్ చెప్పిన మాటలను రాహుల్ గుర్తు చేశారు.

ఏకలవ్యుడి బొటనవేలిని ద్రోణుడు నరికించినట్లే అదానీ, అంబానీ లాభం కోసం చిన్న వ్యాపారుల వేలిని బీజేపీ కత్తిరించిందని రాహుల్ వ్యాఖ్యానించారు. అగ్నివీర్, ప్రశ్నపత్రాల లీక్‌ల ద్వారా యువత బొటనవేలిని కత్తిరించారని మండిపడ్డారు. మద్దతుధర కోసం ఉద్యమిస్తున్న రైతుల బొటనావేలిని కత్తిరించారని దుయ్యబట్టారు. సామాజిక, ఆర్థిక సమానత్వం లేకుంటే రాజకీయ సమానత్వం ఉండదని అంబేడ్కర్ చెప్పారన్న రాహుల్, కులగణనతో సమానత్వం వైపు అడుగులేస్తామని తెలిపారు. మతం, జాతి, కులం, లింగం లేదా జన్మస్థలం ఆధారిత వివక్షను నిషేధించాలని రాజ్యాంగం చెబితే బీజేపీ మాత్రం విద్వేషాన్ని వ్యాప్తి చేస్తోందని తెలిపారు. మనుస్మృతి వంటి ప్రాచీన విధానాలతోనే దేశం నడవాలని బీజేపీ కోరుకుంటోందని ఆరోపించారు.




"రాజ్యాంగం గురించి, భారతదేశాన్ని ఎలా నడపాలని ఆర్ఎస్ఎస్ సుప్రీం లీడర్ సావర్కర్ భావించారో చెబుతూ నా ప్రసంగాన్ని ప్రారంభించాలనుకుంటున్నాను. "రాజ్యాంగంలో చెత్త విషయం ఏమిటంటే, దానిలో భారతీయత ఏమీ లేదు. మనుస్మృతి అనేది మన హిందూ దేశానికి వేదాల తర్వాత అత్యంత పూజనీయమైనది. మన ప్రాచీన కాలం నుంచి మన సంస్కృతి, ఆచారాలు, ఆలోచనలు, ఆచరణలకు ఆధారమైంది." ఇవి సావర్కర్ చెప్పిన మాటలు. సావర్కర్ తన రచనల్లో మన రాజ్యాంగంలో భారతీయత ఏమీ లేదని స్పష్టంగా చెప్పారు. రాజ్యాంగాన్ని మనుస్మృతితో భర్తీ చేయాలని ఆయన చెప్పారు. దానికి వ్యతిరేకంగానే మేం పోరాటం చేస్తున్నాం."

మరోవైపు, భారత్‌లో అందరికీ సమాన ఓటు హక్కు ఉన్నప్పటికీ ఇక్కడ మైనారిటీలకు ఎలాంటి హక్కులు ఉండడం లేదని దుష్ప్రచారం చేయడం సరికాదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజూ విపక్షాలకు హితవు పలికారు. 75 ఏళ్ల రాజ్యాంగ ప్రస్తానంపై లోక్‌సభలో జరుగుతున్న చర్చలో మాట్లాడిన రిజిజూ మైనారిటీల సంక్షేమం కోసం కాంగ్రెస్‌తోపాటు %చీణూ% ప్రభుత్వాలు కూడా ఎంతో కృషి చేశాయని చెప్పారు. ఇప్పుడు విపక్షాలు వారి వ్యాఖ్యలతో అంతర్జాతీయంగా భారత్ ప్రతిష్ఠను దిగజార్చవద్దని హితవు పలికారు. భారత్‌లో మైనారిటీలకు చట్టబద్ధమైన భద్రత ఉందన్న మంత్రి ప్రభుత్వం ఆ నిబంధనకు కట్టుబడి ఉందని వివరించారు. ఐరోపా దేశాల్లో 48 శాతం మైనారిటీలు, ముఖ్యంగా ముస్లింలు వివక్ష ఎదుర్కొంటున్నారని ఒక సర్వేలో తేలిందన్నారు. ఫ్రాన్స్, స్పెయిన్ దేశాల్లో బురా?లు ధరించిన ముస్లింలపై అభ్యంతరం వ్యక్తం అవుతోందని గుర్తుచేశారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్‌లోని సిక్కులు, హిందువులు, క్రైస్తవుల పరిస్థితి ఎలా ఉందో అందరికీ తెలిసిందేనని వివరించారు.

"టిబెట్‌లో అయినా మయన్మార్, శ్రీలంక, బంగ్లాదేశ్, పాకిస్థాన్, అఫ్గానిస్థాన్‌లో అయినా- మైనారిటీల పట్ల అణచివేత జరిగితే, వారికి ఏదైనా కష్టం వస్తే వారు రక్షణ పొందేందుకు మొదట వచ్చే దేశమేదైనా ఉందంటే అది భారతదేశమే. ఇది సురక్షితం కాబట్టే ఇక్కడకు వస్తారు. అలాంటప్పుడు ఈ దేశంలో మైనారిటీలకు భద్రత లేదని ఎలా అంటారు ? మైనారిటీ, మెజారిటీ వ్యక్తుల మధ్య, ప్రతీ ఇంట్లో ప్రతీ కుటుంబంలో చిన్న చిన్న గొడవలు రావడం సహజం. అంతమాత్రాన దేశ ప్రతిష్టను దెబ్బతీసే మాటలు మాట్లాడకూడదు. ఒక పార్టీ కోసం ఈ మాట చెప్పడం లేదు, దేశం కోసం చెబుతున్నా."

## మోదీజీ.. ఆర్టికల్ 26 ఓసారి చదవండి



**న్యూఢిల్లీ:** దేశంలో మైనారిటీల పట్ల వ్యవహరిస్తున్న తీరుపై ఐఏఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ ఆందోళన వ్యక్తం చేశారు. 75 ఏళ్ల రాజ్యాంగంపై లోక్‌సభలో జరిగిన ప్రత్యేక చర్చలో ఆయన మాట్లాడుతూ, వక్ఫ్ ఆస్తులపై మోదీ తప్పుడు సమాచారం ఇస్తున్నారని ఆరోపించారు. ఆర్టికల్ 26ను ఆయన చదువుకోవాలని సూచించారు. వృక్ఫ్ బోర్డు ప్రస్తావన రాజ్యాంగంలో లేదని మోదీ చెబుతున్నారని, ఆయనకు రాజ్యంగ పాఠాలు చెబుతున్నది ఎవరని ప్రశ్నించారు. "ఆర్టికల్ 26 దేశ ప్రజలకు మతస్వేచ్ఛ ఉందని చెబుతోంది. మతపరమైన, స్వచ్ఛంద సేవా కార్యకలాపాల కోసం సంస్థలను ఏర్పాటు చేసుకునే స్వేచ్ఛను ఆ ఆర్టికల్ దేశ ప్రజలకు ఇచ్చింది. రాజ్యాంగంలో వక్ఫ్ బోర్డు ప్రస్తావనే లేదని ప్రధాని చెబుతున్నారు. మీకు పాఠాలు చెబుతున్నది ఎవరు? ముందు ఆర్టికల్ 26ను చదవండి. వక్ఫ్ బోర్డు ఆస్తులను ఊడలాక్కోవడమే మీ లక్ష్యం. బలం ఉంది కదాని వక్ఫ్ ఆస్తులను దోచుకునే ప్రయత్నం చేస్తున్నారు" అని ఒవైసీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. హర్యానా, రాజస్థాన్‌లో గోసంక్షకులకు పోలీస్ హక్కులు ఇచ్చారనీ, మూకదాడులతో ఆ హక్కులను దుర్వినియోగం చేశారని, బెంగాల్‌కు చెందిన షబీర్ మాలిక్ అనే వ్యక్తిని కొట్టి చంపారని ఒవైసీ అన్నారు. ఆయన గోమాంసం తీసుకోలేదని ఆ తర్వాత తెలిసింది. జునైద్, నసీర్‌ను సజీవదహనం చేశారని ఆరోపించారు. "500 ఏళ్ల క్రితం మసీదు ఉందని చెబితే నేను పార్లమెంటును తవ్వి, అక్కడ ఏదైనా దొరికితే అది నాదైపోతుందా?" అని ప్రశ్నించారు.

## ఆర్జీ కర్ మాజీ ప్రిన్సిపాల్‌కు బెయిల్‌పై.. కోల్‌కతాలో నిరసనలు



**కోల్‌కతా:** లేడీ డాక్టర్ హత్యాచారం కేసులో ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్‌కు బెయిల్‌పై కోల్‌కతాలో నిరసనలు వెల్లువెత్తాయి. బాధిత ట్రైనీ డాక్టర్ తల్లిదండ్రులు, పలు వైద్య సంఘాలు, రాజకీయ పార్టీలు శనివారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. 'సీబీఐ ఏం ప్లాన్ చేస్తుందో మాకు తెలియదు. అయినప్పటికీ మేం ఆశ కోల్పోవడం లేదు. న్యాయం కోసం చివరి వరకు పోరాడుతాం. న్యాయ పోరాటం, వీధుల్లో పోరాటం కొనసాగుతాయి' అని బాధితురాలి తండ్రి అన్నారు. కాగా, పశ్చిమ బెంగాల్ జూనియర్ డాక్టర్స్ ఫ్రంట్ (డబ్ల్యూబీజేడీఎఫ్) శనివారం మధ్యాహ్నం కరుణామోయి నుంచి సాల్ట్ లేక్‌లోని సీబీఐ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించింది. సందీప్ ఘోష్‌కు బెయిల్ మంజూరు చేయడంపై జూనియర్ డాక్టర్లు మండిపడ్డారు. 'ఇవాళ ఘోష్ వంటి వ్యక్తులకు బెయిల్ మంజూరు చేశారు. రేపు ప్రసిద్ధ వైద్య కాలేజీలో తిరిగి నియమిస్తారు. మాకు న్యాయం జరిగే వరకు రోడ్లపైనే ఉంటాం. సీబీఐపై మాకు నమ్మకం ఉంది, కానీ ఆ సంస్థ ఏం చేస్తోంది?' అని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు కాంగ్రెస్, వామపక్ష అనుబంధ విద్యార్థి సంఘాలు కూడా పలు చోట్ల నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. సందీప్ ఘోష్‌కు బెయిల్ మంజూరు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 90 రోజుల వ్యవధిలో చార్జిషీట్ దాఖలు చేయడంలో సీబీఐ విఫలమైందని ఆరోపించారు.

## దేశంలో ఈ నాలుగు రాష్ట్రాల్లోనూ అత్యధిక రోడ్డు ప్రమాదాలు..!



రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే దేశంలోని నాలుగు రాష్ట్రాల వివరాలను కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో గడ్కరీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో ఏటా 1,78,000 మంది ప్రాణాలు కోల్పోతున్నారని, వీరిలో 60 శాతం మంది 18-34 ఏళ్ల మధ్య వయస్కులేనని తెలిపారు. 2024 చివరి నాటికి ప్రమాదాలు, మరణాలు 50 శాతం తగ్గుతాయని తాను చెప్పానన్నారు. ప్రమాదాల సంఖ్య తగ్గింపు విషయాన్ని పక్కనపెడితే.. పెరిగిందన్న విషయం ఒప్పుకోవడంలో తనకు ఎలాంటి సందేహం లేదన్నారు. ప్రభుత్వం తరఫున ఎంత చేసినా ఇప్పటికీ చాలా మంది ప్రజలు చట్టానికి భయపడడం లేదన్నారు. అత్యధిక రోడ్డు ప్రమాదాలు నమోదవుతున్న రాష్ట్రాల్లో ఉత్తరప్రదేశ్ ముందున్నది. ఉత్తరప్రదేశ్‌లో 23,652, తమిళనాడులో 18,347, మహారాష్ట్రలో 15,366, మధ్యప్రదేశ్‌లో 13,798 ప్రమాదాలు జరిగాయన్నారు.

దేశ రాజధాని ఢిల్లీలో 1,457 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారని.. ఆ తర్వాత బెంగళూరులో 915 మంది, జైపూర్‌లో 850 మృతి చెందారన్నారు. ప్రమాదాల్లో ఇంత మంది చనిపోతున్నాయని చట్టానికి ఎవరూ పడడం లేదంటూ ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. కొందరు హెల్మెట్ ధరించడం లేదని.. కొందరు ట్రాఫిక్‌లో సిగ్నల్స్‌ని ఉల్లంఘిస్తున్నారని లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమసయంలో వివరించారు. భారతదేశంలో బస్సు బాడీలను తయారు చేయడంలో అంతర్జాతీయ ప్రమాణాలను పాటించాలని ఆయన అధికారులను ఆదేశించారు. బస్సుల్లో కిటికీలకు దగ్గరలో సుత్తి ఉండాలని.. ప్రమాదం జరిగిన సమయంలో సులువుగా బయటపడవచ్చన్నారు. అంతర్జాతీయ సదస్సులకు హాజరయ్యేందుకు వెళ్లినప్పుడల్లా భారత్‌లో రోడ్డు భద్రతా వ్యవస్థ గురించి మాట్లాడేందుకు ఇబ్బందికరంగా ఉంటుందని.. తలెత్తుకునే పరిస్థితి లేదని.. ముఖాన్ని దాచుకునే ప్రయత్నం చేస్తున్నానన్నారు. కొద్దిరోజుల కిందట కుటుంబం సైతం ప్రమాదం బారినపడ్డామని.. దేవుడి దయతో బతికి బయటపడ్డామన్నారు.

## కేంద్రంలో ప్రభుత్వాన్ని రద్దు చేసి మళ్లీ ఎన్నికలు నిర్వహించాలి: అఖిలేష్ యాదవ్



**న్యూఢిల్లీ:** జమిలి ఎన్నికలకు సంబంధించిన 'ఒక దేశం, ఒకే ఎన్నిక' బిల్లు ప్రతిపాదనపై సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ మండిపడ్డారు. ఇంత హడావిడి చేస్తున్న ప్రధాని మోదీ కేంద్రంలో ప్రభుత్వాన్ని రద్దు చేసి మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. శనివారం పార్లమెంట్‌లో రాజ్యాంగంపై చర్చ జరిగింది. ప్రధాని మోదీ హాజరై ఈ చర్చలో పాల్గొని ప్రసంగించారు. కాగా, అఖిలేష్ యాదవ్ ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' ప్రతిపాదనపై మండిపడ్డారు. 'ఈ నివేదికలో 2,000 పేజీలు ఉంటాయని నేను అనుకుంటున్నా. నివేదిక ఏమిటో కూడా మాకు తెలియదు. 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' తీసుకురావడానికి వారు ఇంత హడావిడి చేస్తున్నారు. ప్రధాని మోదీ ఇవాళ (పార్లమెంట్‌కు) వస్తున్నారు. ప్రభుత్వాన్ని ఆయన రద్దు చేయాలి. రాజ్యాంగంపై చర్చ జరుగుతున్నప్పుడు ఇదే మంచి సమయం. మళ్లీ ఎన్నికలు నిర్వహించాలి' అని మీడియాతో అన్నారు.

## మోదీజీ.. ఆర్టికల్ 26 ఓసారి చదవండి



**న్యూఢిల్లీ:** దేశంలో మైనారిటీల పట్ల వ్యవహరిస్తున్న తీరుపై ఐఏఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ ఆందోళన వ్యక్తం చేశారు. 75 ఏళ్ల రాజ్యాంగంపై లోక్‌సభలో జరిగిన ప్రత్యేక చర్చలో ఆయన మాట్లాడుతూ, వక్ఫ్ ఆస్తులపై మోదీ తప్పుడు సమాచారం ఇస్తున్నారని ఆరోపించారు. ఆర్టికల్ 26ను ఆయన చదువుకోవాలని సూచించారు. వృక్ఫ్ బోర్డు ప్రస్తావన రాజ్యాంగంలో లేదని మోదీ చెబుతున్నారని, ఆయనకు రాజ్యంగ పాఠాలు చెబుతున్నది ఎవరని ప్రశ్నించారు. "ఆర్టికల్ 26 దేశ ప్రజలకు మతస్వేచ్ఛ ఉందని చెబుతోంది. మతపరమైన, స్వచ్ఛంద సేవా కార్యకలాపాల కోసం సంస్థలను ఏర్పాటు చేసుకునే స్వేచ్ఛను ఆ ఆర్టికల్ దేశ ప్రజలకు ఇచ్చింది. రాజ్యాంగంలో వక్ఫ్ బోర్డు ప్రస్తావనే లేదని ప్రధాని చెబుతున్నారు. మీకు పాఠాలు చెబుతున్నది ఎవరు? ముందు ఆర్టికల్ 26ను చదవండి. వక్ఫ్ బోర్డు ఆస్తులను ఊడలాక్కోవడమే మీ లక్ష్యం. బలం ఉంది కదాని వక్ఫ్ ఆస్తులను దోచుకునే ప్రయత్నం చేస్తున్నారు" అని ఒవైసీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. హర్యానా, రాజస్థాన్‌లో గోసంక్షకులకు పోలీస్ హక్కులు ఇచ్చారనీ, మూకదాడులతో ఆ హక్కులను దుర్వినియోగం చేశారని, బెంగాల్‌కు చెందిన షబీర్ మాలిక్ అనే వ్యక్తిని కొట్టి చంపారని ఒవైసీ అన్నారు. ఆయన గోమాంసం తీసుకోలేదని ఆ తర్వాత తెలిసింది. జునైద్, నసీర్‌ను సజీవదహనం చేశారని ఆరోపించారు. "500 ఏళ్ల క్రితం మసీదు ఉందని చెబితే నేను పార్లమెంటును తవ్వి, అక్కడ ఏదైనా దొరికితే అది నాదైపోతుందా?" అని ప్రశ్నించారు

# నేటి నుంచే గ్రూప్ 2 పరీక్షలు

**మహిళ అభ్యర్థులకు మంగళసూత్రం గాజులకు పర్మిషన్**

**నిమిషం ఆలస్యమైన ఇంటికే..**

**హైదరాబాద్ :** తెలంగాణలో ఆదివారం, సోమవారం గ్రూప్ 2 పరీక్ష నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. 783 పోస్టుల భర్తీకి గ్రూప్ 2 నోటిఫికేషన్ ను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇవ్వగా. 5,51, 847 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 58 రిజీయన్ కేంద్రాల్లో 1368 పరీక్షా కేంద్రాలను ఎగ్జామ్ నిర్వహణ కోసం ఏర్పాటు చేశారు. డిసెంబర్ 15, 16 తేదీల్లో రెండు రోజుల పాటు, నాలుగు పేపర్ల ఎగ్జామ్ జరగనుంది. డిసెంబర్ 9 నుంచే ఆన్ లైన్ లో హాల్ టికెట్లు అభ్యర్థులకు అందు బాటులో ఉంచారు. మొదటిరోజు పరీక్ష నేడు పేపర్ -1 ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు. పేపర్ -2 మధ్యా హ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జరుగుతుంది. రెండో రోజు పరీక్ష డిసెంబర్ 16 సోమవారం పేపర్ 3 ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, పేపర్ 4 మధ్యా హ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జరుగుతుంది. ఒక్కో పేపర్ లో 150 ఆబ్జెక్టివ్ ప్రశ్నలు ఉంటాయి. సమాధానం రాసేందుకు అభ్యర్థులకు ఓఎంఆర్ షీట్‌ను అందజేస్తారు. గ్రూప్ -2 పరీక్ష నిర్వహణకు 49,843 మంది విద్యాసంస్థల సిబ్బందిని కేటాయించారు. వీరితో పాటు జిల్లా కలెక్టర్ కార్యాలయ సిబ్బంది 1,719 మంది పాల్గొననున్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూప్ -2 పరీక్షకు భారీ బందోబస్తును ఏర్పాటు చేయనున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ ను అమలు చేయనున్నారు. పరీక్ష నిర్వహణకు



6,865 మంది పోలీసులతో భద్రత కల్పించనున్నారు. సీసీ కెమెరాలతో నిఘాలో పరీక్షలు జరుగుతాయి.

**అభ్యర్థులు గుర్తు పెట్టు కోవాల్సిన నిబంధనలు:**

ప్రతి పేపర్ పరీక్ష ప్రారం భానికి అరగంట ముందే ఎగ్జామ్ సెంటర్ గేట్లు మూసివేస్తారు. ఉద యం 9.30, మధ్యాహ్నం 2.30 కి గేట్లు మూసివేత

ఉదయం 8.30 నుంచి, మధ్యాహ్నం 1.30 నుంచి పరీక్ష కేంద్రంలోకి అభ్యర్థు లను అనుమతి ఇస్తారు.

పరీక్ష హాల్ లోకి బ్లూ ఆర్ బ్లాక్ బాల్ పాయింట్ పెన్, పాస్ ఫోటో అంటించిన హాల్ టికెట్ తో పాటు ఏదైన ప్రభుత్వ ఫోటో ఐడెంటింటి కార్డు తీసుకొని రావాలి.

ఎలక్ట్రానిక్ వస్తువులు, పేపర్లు, అదనపు స్టేషనరీ ని అనుమతించరు. మహిళా అభ్యర్థులకు మంగళ సూత్రం, గాజులు వంటివి మాత్రమే అను మతి ఇస్తారు. ఇతర ఆభరణాలను కూడా అనుమతించరు. షూస్ ధరించిన వారిని పరీక్ష కేంద్రంలోకి అనుమతిం చరు.పరీక్షా కేంద్రాలను ఒకరోజు ముందుగానే చూసుకొని సరైన సమయంలో ఎగ్జామ్ కేంద్రానికి చేరుకోవాలి.

# 'చిత్తశుద్ధితో గురుకులాల ప్రక్షాళన

**రంగారెడ్డి :** విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించి తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములను చేయాలని ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. జిల్లాలోని మొయినాబాద్ మండలం చిల్కూరులోని టీజీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో కామన్ డైట్ ప్లాన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాల్లో కామన్ డైట్ ప్లాన్ కార్యక్రమాన్ని రేవంత్ ప్రారంభించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో ప్రతిభ కలిగిన విద్యార్థులు ఉన్నారని నమ్మకం, ఆత్మవిశ్వాసం కలిగించినందుకు ధన్యవాదాలు తెలిపారు. కొన్నేళ్లుగా ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు టాలెంట్ ఎక్కువని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు తక్కువ అనే అపోహ బలంగా నాటుకుపోయిందని.. అలాంటి అపోహలను తొలగించాలని ప్రజా ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పీవీ నరసింహారావు మొట్టమొదటిసారిగా రెసిడెన్షియల్ స్కూల్ ప్రారంభించారని తెలిపారు.

**సమూల ప్రక్షాళన..**

రెసిడెన్షియల్ స్కూల్‌లో చదువుకున్న వారు ఎంతో మంది ఐఏఎస్, ఐపీఎస్ లుగా ఎంపికయ్యారని.. బుర్రా వెంకటేశం ఐఏఎస్, మహేందర్ రెడ్డి ఐపీఎస్.. రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులే అని చెప్పారు. రెసిడెన్షియల్ స్కూల్‌లో చదువుకున్న వాళ్లు ఎంతో మంది గొప్పగా రాణించారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలలో సంపూర్ణ విశ్వాసం కల్పించాలని ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చిందన్నారు. విద్యా వ్యవస్థను సమూల ప్రక్షాళన చేసి, విద్యా ప్రమాణాలు పెంచాలన్న దృఢ సంకల్పంతో ప్రభుత్వం ముందుకు వెళుతోందని వెల్లడించారు. డైట్, కాస్మోటిక్, మౌలిక వసతులకు గత ప్రభుత్వం సరైన ప్రాధాన్యత ఇవ్వలేదని విమర్శించారు. ఇది ప్రజా ప్రభుత్వం అని నిరూపించేందుకు సింగిల్ స్ట్రోక్‌లో డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచుతూ నిర్ణయం తీసుకున్నామన్నారు.

**వారికి ఎక్కువ అర్హత ఉందా..**

పెరిగిన ధరలు, విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ 200 శాతం పెంచామని తెలిపారు. దేశ చరిత్రలో ఒకేసారి ఇంత మొత్తం పెంచడం ఎక్కడా జరగలేదన్నారు. రాష్ట్రంలోని 26 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 23 లక్షలు విద్యార్థులు చదువుకుంటున్నారని.. 11వేల ప్రైవేటు పాఠశాలల్లో 33 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారన్నారు. ప్రైవేట్ స్కూల్స్‌లో చదువు చెప్పేవారికి ప్రభుత్వ ఉపాధ్యాయుల కంటే ఎక్కు అర్హత ఉందా అని ప్రశ్నించారు. మల్టీ టాలెంటెడ్ స్టూడెంట్స్‌ను మనం ఎందుకు తయారు చేయలేకపోతున్నామని అడిగారు. ఎందుకు మనం ఆ ఆలోచన చేయకూడదు.. ఇది మన బాధ్యత కాదా? అని అన్నారు.

**ఆత్మ పరిశీలన చేసుకోవాలి..**

"సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ల లాంటివి. విద్యార్థుల కోసం పెట్టేది ఖర్చు కాదు.. అది వారి భవిష్యత్‌కు పెట్టుబడి. 70 ఏళ్ల నుంచి నేర్చుకున్నదేంటి... వచ్చే విద్యా సంవత్సరం కోసం ముందు నుంచే ఎందుకు ప్రణాళికలు వేసుకోవడం లేదు. ఇది ప్రభుత్వం తరపున మనం ఆత్మపరిశీలన చేసుకోవాలి.. వీటికి శాశ్వత పరిష్కారం చూపాల్సిన బాధ్యత మనపై ఉంది. ఇది మన బాధ్యత.. ఈ బాధ్యత నుంచి మనం తప్పించుకోలేం. ఫుడ్ పాయిజన్ జరిగి ఈ మధ్య ఒక బాలిక మరణించింది.. ఆ బాలిక తల్లిదండ్రులు ఎంత బాధపడి ఉంటారు. శ్రీమంతుడుకి , పేదవాడికి వారి పిల్లల పట్ల ఒకే రకమైన ప్రేమ ఉంటుంది. మనల్ని నమ్మి వాళ్లు హాస్టళ్లకు పంపితే.. మనం ఎంత బాధ్యతగా ఉండాలో ఒక్కసారి ఆలోచన చేయాలి. ఇది మన గౌరవ ప్రతిష్టలను పెంచేదా.. తగ్గించేదా..? ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది" అని పేర్కొన్నారు.

**పాఠశాలలను సందర్శించాల్సిందే...**

ప్రతీ నెలా 10వ తేదీలోగా గ్రీన్ ఛానెల్ ద్వారా నిధులు అందజేసేలా అధికారులకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. విద్యార్థుల యూనిఫామ్ కుట్టు పని రాష్ట్రంలోని మహిళా సంఘాలకు అప్పగించామన్నారు. కుట్టు పనికి ఇచ్చే రుసుం రూ.25 నుంచి రూ.75 కు పెంచి వారికి అప్పగించామన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత కరెంట్ ఇస్తున్నామని.. వారంలో రెండు, మూడు రోజులు రెసిడెన్షియల్ పాఠశాలలను సందర్శించాలని అధికారులు, ప్రజా ప్రతినిధులకు ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామన్నారు. నైపుణ్యం లేకపోవడం వల్లే నిరుద్యోగ సమస్య పెరుగుతోందన్నారు. అందుకే రాష్ట్రంలో 75 ఐటీఐలను టాటా సంస్థతో కలిసి అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్ గ్రేడ్ చేశామని చెప్పారు.ర యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా నిరుద్యోగులకు నైపుణ్యాలను అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. మన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ దేశానికే ఆదర్శమని చెప్పుకొచ్చారు.

గురుకులాల ప్రక్షాళన కోసం ప్రభుత్వం సిద్ధం : ప్రైవేట్ స్కూళ్లు వచ్చాక కొంతవరకు గురుకులాల ప్రభావం తగ్గిందని సీఎం అన్నారు. గురుకులాల ప్రక్షాళన కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం రేవంత్? రెడ్డి అన్నారు. పదేళ్లుగా బీఆర్ఎస్ సర్కారు డైట్ ఛార్జీలు పెంచలేదని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక గురుకులాల డైట్? ఛార్జీలు పెంచామని పేర్కొన్నారు. 40 శాతం డైట్? ఛార్జీలు, 200 శాతం కాస్మోటిక్? ఛార్జీలు పెంచడం చరిత్ర అని సీఎం అన్నారు. 16 ఏళ్లలో ఒక్కసారైనా కాస్మోటిక్? ఛార్జీలు పెంచలేదని మండిపడ్డారు.

ప్రభుత్వ పాఠశాలల కంటే ప్రైవేట్ పాఠశాలల్లో ఎక్కువ మంది చదువుతున్నారని సీఎం తెలిపారు. డైట్? ఛార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నామన్నారు. విద్యార్థులపై పెడుతున్న పెట్టుబడి ఖర్చు కాదని, భవిష్యత్తులో పునర్ నిర్మాణం కోసం పెట్టే ఖర్చు అని సీఎం రేవంత్? పేర్కొన్నారు. గురుకులాల్లో మార్పులు తీసుకు వస్తున్నామని, ఇక్కడి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని సీఎం తెలిపారు.

**స్కిల్ వర్సిటీ దేశానికే ఆదర్శం**

75 ఐటీఐలను ఏటీసీలుగా అప్?గ్రేడ్? చేశామని సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు. ఐటీఐల్లో చేరితే కచ్చితంగా ఉద్యోగం వస్తుందని అవగాహన కల్పించాలని సీఎం ఆదేశించారు. రంగారెడ్డి జిల్లాలోనే యంగ్? ఇండియా స్కిల్స్? వర్సిటీ ఉందని గుర్తు చేశారు. స్కిల్స్? వర్సిటీ దేశానికే ఆదర్శమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు. చిన్నారులతో సీఎం రేవంత్? రెడ్డి కాసేపు ముచ్చటించి, మధ్యాహ్న భోజనం వారితో కలిసి చేశారు.

**మీలో టాలెంట్‌కు సాన పెట్టండి..**

2028 ఒలింపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. క్రీడల్లో రాణించిన వారిని ప్రోత్సహించే ఉద్దేశంతో నిఖత్ జరీన్, సిరాజ్ లాంటి వారికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామన్నారు. "క్రీడల్లో రాణించండి... మీలో టాలెంట్‌కు సాన పెట్టండి" అని అన్నారు. విద్యార్థులలో ఉన్న ఇతర టాలెంట్‌ను ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. వారికి కావాల్సిన శిక్షణ అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు. కార్పొరేట్‌కు ధీటుగా ప్రతీ నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

**స్కూల్స్ విజిట్ చేస్తా..**

"ఈ విద్యార్థులు అనాధాలు కాదను.. వాళ్లు రాష్ట్ర సంపద. నాణ్యమైన విద్యతో పాటు మౌలిక వసతులు అందించాల్సిన బాధ్యత ఉంది. ఇది ఖర్చు కాదు.. భవిష్యత్ తరాలకు పెట్టుబడిగా చూడాలి. భవిష్యత్‌లో నేను ఎక్కడికి వెళ్లినా రెసిడెన్షియల్ స్కూల్స్ విజిట్ చేస్తా.. ఎవరైనా తప్పు చేస్తే వారిపై చర్యలు తప్పవు. విద్యార్థులతో మెస్ మేనేజ్మెంట్ కమిటీలను ఏర్పాటు చేయండి. వారు తినే ఆహారాన్ని వాళ్లే మానిటరింగ్ చేసుకునే వీలు కల్పించాలి" అని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

# దేశానికే ఆదర్శంగా కులగణన

-మొదటిపేజీ తరువాయి

తాను ఎప్పుడూ చెబుతూ ఉంటానని, ఊళ్లో భూమి అమ్ముకోవాలంటే ముందు కురుమలకు అమ్ముకోవాలని చెబుతుంటానని తెలిపారు. పార్లమెంటులో కూడ కురుమ సోదరుల ప్రాతినిధ్యం పెంచుతామని చెప్పారు.

"కురుమలు అత్యంత నమ్మకస్తులని నేను ఎప్పుడూ చెబుతూ ఉంటాను. ఊళ్లో భూమి అమ్ముకోవాలంటే ముందు కురుమలకు అమ్ముకోవాలని చెబుతుంటాను. కురుములకు భూమి అమ్మితే డబ్బు నడుముకు కట్టుకుని తెచ్చి ఇస్తారు.. వారు ఇచ్చిన డబ్బును లెక్కపెట్టుకోవాల్సిన అవసరం లేదు. దొడ్డి కొమురయ్య ఆనాడు రైతాంగ పోరాటంలో తెగువ చూపారు. దొడ్డి కొమురయ్య రైతాంగ పోరాటాన్ని ముందుండి నడిపారు. కురుమలు తెలంగాణ పునర్?నిర్మాణంలో భాగస్వాములు కావాలనేది ప్రభుత్వ కోరిక. ఈ కురుమ



భవనం విద్యకు వేదిక కావాలి" అని ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి పేర్కొన్నారు.

గెలవకపోతే టికెట్లు ఎందుకు ఇచ్చారంటారు : కురుమలకు, యాదవులకు రెండేసి చొప్పున ఎంపీ సీట్లు ఇచ్చామని ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి గుర్తు చేశారు. కురుమలను గెలిపించుకోవాల్సిన బాధ్యత వారిపైనే ఉందన్నారు. గెలవకపోతే టికెట్లు ఎందుకు ఇచ్చారని ప్రశ్నలు వస్తాయని చెప్పారు. కర్ణాటక సీఎం సిద్ధరామయ్య కురుమ వర్గానికి చెందిన వ్యక్తినేనని సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు.

"మృదు స్వభావులు, సున్నిత మనస్కులు ఎవరినైనా మనం ఎందుకు ఇబ్బంది పెట్టేలా మన కష్టాన్ని మనం నమ్మకుందాం. మన చెమటను నమ్ముకుందాం. అవసరమైతే ఒక గంట ఎక్కువ పని చేయాలి అంతేగానీ ఎవరికీ నష్టం కలిగించవద్దని కోరుకునే సోదరులు కురుమ సోదరులు. అలాంటి కురుమలు నుంచి వచ్చిన దొడ్డు కొమురయ్య గొప్ప పోరాట యోధుడు. ఆనాడు నిజాం, రజాకార్లకు వ్యతిరేకంగా జరిగిన రైతాంగ పోరాటంలో ముందుండి నడిపించారు. కురుమలు తెలంగాణ పునర్? నిర్మాణంలో భాగస్వామ్యం కావాలి. ఇది ప్రభుత్వ కోరిక. ఈ కురుమ భవనం విద్యకు వేదిక కావాలి.'

## కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం.. గురుకుల విద్యార్థులకు శాపం




-మొదటిపేజీ తరువాయి

వారికి చికిత్స అందించారు. నాలుగు రోజులు గడించింది. అయినా వారు పూర్తి ఆరోగ్యవంతులు కాలేదు. విద్యార్థిని లీలావతిని నిమ్స్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. తోటి విద్యార్థులతో ఆడుతూ, పాడుతూ బడిలో పాఠాలు నేర్చుకోవాల్సిన ఆ చిన్నారి.. మౌనంగా ఇలా నిమ్స్ ఆసుపత్రి బెడ్‌పై ఉండటం చూస్తే మనసు కలిచివేస్తున్నది. ఆ విద్యార్థిని త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను. ప్రభుత్వ నిర్లక్ష్యం అభం, శుభం తెలియని గిరిజన బిడ్డకు శాపంగా మారింది. తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగుల్చుతున్నది అని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. వాంకిడి గురుకుల విద్యార్థులకు చికిత్స అందించడంలో జరిగిన వైఫల్యం ఇక్కడ కనిపిస్తున్నది. మొన్న శైలజ మృతికి ప్రభుత్వం కారణం అయ్యింది. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో వరుస ఫుడ్ పాయిజన్లు జరిగి విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతుంటే ప్రభుత్వం ఏం చేస్తున్నట్టు? రాష్ట్ర వ్యాప్తంగా కాదు, కనీసం సొంత జిల్లా ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలను సైతం పట్టించుకోని నిర్లక్ష్యపు ముఖ్యమంత్రి ఈ రేవంత్ రెడ్డి. గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ అభం శుభం తెలియని విద్యార్థులకు శాపం అవుతున్నదని ప్రాణాలను బలిగొంటుందని రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని సార్లు చెప్పినా అర్థం కావడం లేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

విద్యా మంత్రి, ఎస్సీ, ఎస్టీ మంత్రి కూడా రేవంత్ రెడ్డి. ముఖ్యమంత్రి వద్ద ఉన్న శాఖల నిర్వహణలో వైఫల్యం. చూడడానికి వెళ్తే ప్రతిపక్ష నాయకులను అడ్డుకుంటారు. సబితా ఇంద్రా రెడ్డిని, సత్యవతి రాథోడ్‌ని అరెస్టు చేశారు. ఢిల్లీ పెద్దలను ప్రసన్నం చేసుకోవడంపై ఉన్న ధ్యాస, కనీసం జిల్లాలో ఉన్న పిల్లల భవిష్యత్తుపై లేదా? నిన్న నల్గొండ %-% కేతేపల్లి మండలం గురుకులంలో ఐదో తరగతి చదువుతున్న నీలం సాయి గణేష్ పాము కాటుకు గురయ్యాడు. ఆసుపత్రి పాలయ్యాడు. ఫుడ్ పాయిజన్ కేసులు, కుక్క కాట్లు, పాము కాట్లు, ఎలుక కాట్లు, కరెంటు షాక్‌లు నిత్య కృత్యం అవుతున్న ప్రభుత్వం ముద్దు నిద్ర వేడడం లేదు. ఇప్పటి వరకు 49 మంది విద్యార్థులు చనిపోతే ఉలుకు లేదు పలుకు లేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## కేసీఆర్ పాలనలో హాస్టళ్లలో దుర్భర దయనీయ పరిస్థితులు

-మొదటిపేజీ తరువాయి

రేవంత్ రెడ్డి ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్మిస్తున్నారని అన్నారు.

సకల సదుపాయాలతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం జరుగుతోందని చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో కొన్ని అమలు చేయలేకపోయామని ఇది వాస్తవమని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వ ఆర్థిక దోపిడీ కారణంగా సంక్షేమ పథకాలు అమలుకు కాస్త ఆలస్యమైందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకి మిత్తి కట్టడానికే తెలంగాణ ఆర్థిక వనరులు సరిపోవటం లేదని అన్నారు. తప్పని సరిగా ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఆర్థిక సమస్యలు ఉన్న మాట వాస్తవమని చెప్పారు. ఆర్థిక ఇబ్బందుల అధిగమించి పేదల ప్రభుత్వంలో పేదల సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు.

**వరిలో తెలంగాణ నెంబర్ వన్: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

భద్రాద్రి కొత్తగూడెం: రైతులకు మేలు చేసేలా వ్యవసాయ విద్యలో పరిశోధనలు జరగాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఇవాళ(శనివారం) అశ్వారావుపేట అగ్రికల్చర్ కాలేజ్‌లో ఆచార్య జయశంకర్ యూనివర్సిటీ డైమండ్ జూబ్లీ ఉత్సవాల్లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, కలెక్టర్ జితేష్ పాటిల్ యూనివర్సిటీ ప్రొఫెసర్లు సైంటిస్టులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. పూజ్యులు నందమూరి తారక రామారావు వల్లే అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేశామని అన్నారు.

35 ఏళ్ల ప్రస్థానంలో రెండు వేల 500 మంది వ్యవసాయ విద్యార్థులు తయారు అయ్యారని చెప్పారు. వ్యవసాయ కళాశాల తన కలల పంట అని చెప్పారు. ఇతర వ్యవసాయ కళాశాలలకు ఆదర్శంగా అశ్వారావుపేట కాలేజ్ ఉండాలని చెప్పారు. పంటలకు వాల్యూ యాడెడ్ రావాలంటే ప్రాసెసింగ్ ప్లాంట్స్ నెలకొల్పాలని చెప్పారు. పామాయిల్ మొక్కల నుంచి బై ప్రాడెక్ట్స్ పరిశోధనలు జరగాలన్నారు. భవిష్యత్‌లో కలెక్టర్ ఎస్పీల కంటే ఎక్కువ ఆదాయం పామాయిల్ రైతులకు వస్తుందని తెలిపారు. వరిలో తెలంగాణ నెంబర్ వన్‌గా నిలిచిందని చెప్పారు. గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపేలా ప్రణాళిక చేయాలని సూచించారు. అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలో ఆధునిక మౌలిక వసతులు ఏర్పాటు బాధ్యత తనదేనని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## 'ఇబ్బందులు రాకుండా ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ

ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ అనుకూలమని సీఎం రేవంత్ రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. చేవెళ్ల డిక్లరేషన్? ద్వారా ఎస్సీ వర్గీకరణపై పార్టీ వైఖరి ఖర్గే తెలిపారన్నారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పునకు తమ ప్రభుత్వం కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. హైదరాబాద్‌లో నిర్వహించిన గ్లోబల్ మాదిగ డే - 2024 కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, వారం రోజుల్లో ఎస్సీ వర్గీకరణపై షమీమ్ అక్తర్ కమిషన్ నివేదిక వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఇబ్బందులు రాకుండా పకడ్బందీగా ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ చేస్తామని పేర్కొన్నారు. రాజకీయ, అధికార నియామకాల్లో మాదిగలకు ప్రాధాన్యం ఇస్తున్నామని వివరించారు. చరిత్రలో తొలిసారి ఓయూ వీసీగా మాదిగను నియమించామని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు.

"ఉస్మానియా యూనివర్సిటీకి వీసీగా మాదిగను 100 సంవత్సరాల చరిత్రలో మన ప్రభుత్వం నియమించింది. ఏ అవకాశం వచ్చినా రాజకీయ పరమైన, అధికారులకు సంబంధించి నియామకాలు ఏది చేపట్టిన మాదిగ సామాజిక వర్గానికి వారు అడగకుండానే వారు కావాల్సిన దానికన్నా ఎక్కువగానే ఇస్తున్నాము. ఈ రాష్ట్ర ప్రభుత్వం మీకు అన్యాయం జరగనివ్వదు. మీకు న్యాయం చేయడానికి అన్ని రకాల ప్రయత్నాలు చేస్తోంది. నేను ఎక్కడికి వెళ్లిన సరే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ గురించి మాట్లాడుతున్నాను. ఈ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకం తీసుకుంది. ఆ యూనివర్సిటీని పీపీపీ మోడల్‌లో ప్రారంభించాం. అందులో కూడా పైడిపాటి దేవయ్యను బోర్డు మెంబర్‌గా నియమించాం.'

## ప్రభుత్వ హాస్టళ్ల దుస్థితికి బీఆర్ఎస్సే కారణం

**ఖమ్మం:** తెలంగాణ ప్రభుత్వ హాస్టళ్ల పెండింగ్ మెస్ ఛార్జీలన్నీ మంజూరు చేసినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే నాటికి కొన్ని నెలల మెస్ ఛార్జీలు పెండింగ్‌లో ఉన్నాయని భట్టి చెప్పారు. ప్రస్తుతం అన్నీ బిల్లులను మంజూరు చేసినట్లు వెల్లడించారు. పిల్లల ఆహారంలో ఎక్కడా కల్తీ ఉండకూడదని, నాణ్యత లోపించినట్లు ఎక్కడ కనిపించినా కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. పొరపాటున తేడా వచ్చినా సహించేది లేదని, ఉపేక్షించే ప్రసక్తే లేదని డిప్యూటీ సీఎం చెప్పారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా బోనకల్‌లోని ప్రభుత్వ హాస్టల్‌ను భట్టి విక్రమార్క సందర్శించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. " గత బీఆర్ఎస్ ప్రభుత్వం పాఠశాలలు, హాస్టళ్ల మెనూ ఛార్జీలను పట్టించుకోలేదు. అదే పెద్దలు నేడు పాఠశాలలు సందర్శించి భోజనం బాగోలేదంటూ ఆరోపణలు చేస్తున్నారు. వారికి

## సంపాదకీయం

# పేదరికం బాలకార్మిక వ్యవస్థ!

కాలచక్రం తిరుగుతూనే ఉంది. పేదల, ధనికుల వ్యత్యాసం కొనసాగుతూనే ఉంది. ప్రజల విభజనే కాకుండా ప్రపంచ దేశాల మధ్య అ విభజన ఏర్పడింది. పెట్టుబడిదారీ సామ్రాజ్యవాద దేశాలు, అభివృద్ధి చెందుతున్న దేశాలు, వెనుకబడిన దేశాలుగా ప్రపంచ విభజించబడింది. సామ్రాజ్యవాద దేశాలు మిగతా దేశాల, ముఖ్యంగా వెనుకబడిన దేశాల సహజ వనరులను, సంపదలను తరలించుకుపోతుంటే, సామ్రాజ్యవాదంతో కుమ్మక్కు అయిన వివిధ దేశాల బడా పెట్టుబడిదారులు, బడా భూస్వాములు, ఆ వర్గాలకు ప్రాతినిధ్య వహిస్తున్న ప్రజావ్యతిరేక ప్రభుత్వాలు ప్రజాసంపదలను దోచుకుంటున్నాయి. ఫలితంగా ప్రపంచంలో పేదరికం ఒక పక్క, కొద్ది మంది వద్ద సంపద కేంద్రీకరణ మరోపక్క ఉంది. పేదరికం ఫలితంగా, పేద కుటుంబాలు ముఖ్యంగా వెనుకబడిన దేశాల పేదలు తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. ఫ్యాక్టరీల్లో, సేద్యపు భూముల్లో పగలు, రాత్రి పని చేసినా వారి కుటుంబ పోషణ సమస్యగా మారింది. ఆటపాటలతో, బడికి వెళ్లి చదువుకోవాల్సిన వారి పిల్లలను కుటుంబ పోషణలో భాగస్వాములుగా పనులకు పంపుతున్న ఫలితంగా వారు బాలకార్మికులుగా మారుతున్నారు. పేదల కుటుంబాల ఆదాయంలో, పిల్లల ద్వారా వచ్చే ఆదాయం 25 నుండి 40 శాతంగా ఉంది. ప్రపంచంలో పేద కుటుంబాల్లో కోట్లాది పిల్లలు ఉన్నారు. బాల కార్మికులు : 19వ, 20వ శతాబ్దంలో అనేక దేశాల్లోని 5 నుంచి 14 సంవత్సరాల వయస్సు గల బాలకార్మికులు ఒకే విధంగా పని చేస్తున్నారు. ప్రధానంగా వ్యవసాయం, గృహ ఆధారిత, కర్మాగారాల, మైనింగ్, రెస్టారెట్లు, పాడి పరిశ్రమ, న్యూస్ పేపర్ల బాయ్స్ వంటి పనులు చేస్తున్నారు. 2023 నాటికి ప్రపంచంలోని అత్యంత పేద దేశాల్లో ప్రతి ఐదుగురిలో ఒకరు బాల కార్మికునిగా ఉన్నారు. వీరిలో అత్యధిక సంఖ్యలో సబ్ – సహారా ఆఫ్రికాలో నివసిస్తున్నారు. ఇక్కడ ప్రతి నలుగురిలో ఒకరి కన్నా ఎక్కువ మంది పిల్లలు బాల కార్మికులుగా ఉన్నారు. 2017లో ఆఫ్రికా దేశాలైన మాలి, బెనిన్, చాడ్, గినియా బస్సౌలలో 5 నుంచి 14 సంవత్సరాల పిల్లల్లో 50 శాతం పైగా బాల కార్మికులు పనిచేస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువ మంది బాల కార్మికులు వ్యవసాయ రంగంలో పని చేస్తున్నారు. యునిసెఫ్, అంతర్జాతీయ కార్మిక సంస్థల లెక్కల ప్రకారం 2021లో ప్రపంచ వ్యాప్తంగా 5 నుంచి 17 సంవత్సరాల వయస్సు గల బాల కార్మికులు 168 మిలియన్ల మంది ఉన్నారు. వీరితో పాటు కోవిడ్ 19 కాలంలో మరో 9 కోట్ల మంది బాల కార్మికులుగా మారారు. ఆసియా ఖండంలో 22%, ఆఫ్రికాలో 32%, లాటిన్ అమెరికాలో 17% మంది బాల కార్మికులుగా పని చేస్తున్నారు. ఆసియాలోనే 114 మిలియన్ల మంది బాల కార్మికులు ఉన్నారు. మాపుల్ క్రాఫ్ట్ చైల్ లేబర్ ఇండెక్స్ 2012 ప్రకారం ప్రపంచ వ్యాపితంగా పని చేస్తున్న 76 కంపెనీలు విపరీతంగా బాల కార్మికులచేత పని చేస్తున్నాయి. ఫ్యాక్టరీ యజమానులు, పెద్ద గృహ యజమానులు, రెస్టారెంట్ల యజమానులు తక్కువ వేతనాలతో బాలకార్మికుల చేత ఎక్కువ పనిచేస్తున్నారు. వారి శ్రమ ద్వారా అధికంగా లాభం పొందుతున్నారు.

బాలలు మాత్రం శ్రమ దోపిడీకి గురవుతున్నారు. భారతదేశంలో : భారతదే శంలో పేదరికం, అధిక నిరక్షరాస్యత, నిరుద్యోగం వంటి కారణాలతో లక్షలాది మంది పిల్లలు బాల కార్మికులుగా మారుతున్నారు. సేవ్ ది చిల్డ్రన్స్ నివేదిక ప్రకారం 14 –17 సంవత్సరాల మధ్య వయసు గల పిల్లలు ప్రమాదకరమైన పనుల్లో ఉన్నారు. భారత శ్రామిక శక్తిలో బాల కార్మిక శక్తి 62.8 శాతంగా ఉంది. బాలికల కంటే బాలురు ఎక్కువగా ఉన్నారు. బాల కార్మికులు గ్రామీణ భారతంలో ఎక్కువగా ఉన్నారు. ఇక్కడ 80% పిల్లలకు పని కల్పించింది. భారత దేశం వ్యవసాయ దేశం కావటం, అత్యధిక ప్రజలు గ్రామీణ ప్రాంతంలో ఉండటమే అందుకు కారణం. పాలకుల విధానాల వల్ల గ్రామీణ ఉపాధి తగ్గుతూ ఉండటం వల్ల, బాల కార్మికులు గ్రామీణ ప్రాంతం నుంచి పెద్ద పట్టణాలకు వలసపోతున్నారు. ఫలితంగా పట్టణాల్లో బాల కార్మికుల సంఖ్య పెరుగుతూ ఉంది. బాల కార్మికులపై జరిగిన ఒక అధ్యయనం ప్రకారం భారత దేశంలో 1,26,66,377 మంది బాల కార్మికులు ఉన్నారు. ఇది ప్రపంచంలోనే అత్యధికం. ఒక్క ఉత్తరప్రదేశ్‌లోనే 19,27,997 ఉండగా, దేశ రాజధాని ఢిల్లీలో 10 లక్షల పైగా ఉన్నారు. భారత ప్రభుత్వ నేషనల్ శాంపిల్ సర్వే ప్రకారం దేశంలోని ముస్లిం జనాభాలోనే ఎక్కువ మంది బాల కార్మికులు ఉన్నారు. ఈ ఎక్కువ 40%గా ఉంది. అందుకు కారణం ఆర్థికంగా, సాంఘికంగా బాగా వెనుకబడి ఉండటం, నిరక్షరాస్యత ఎక్కువగా ఉండటమే. బాల కార్మికుల సమస్యలు: పిల్లలు బాల కార్మికులుగా మారటం వల్ల, వారిని బాల్యానికి దూరం చేస్తుంది. వారి భద్రత, శారీరక, మానసిక ఆరోగ్యం ప్రభావం చూపుతుంది. ప్రపంచ వ్యాప్తంగా వంద మంది పిల్లల్లో 16 మంది బాల కార్మికులుగా దోపిడీకి గురవుతున్నారు. గనులు, కర్మాగారాల్లో ప్రమాదకరమైన పనులు చేస్తున్నారు. అక్రమ రవాణా ద్వారా శ్రమ దోపిడీకి గురవుతున్నారు. పిల్లలుగా విక్రయించబడుతున్నారు. కుటుంబ అప్పులు తీర్చటానికి పిల్లల చేత బలవంతంగా పని చేయిస్తున్నారు. గనుల్లో పని చేసే పిల్లలు సొరంగం కూలిపోవటం వల్ల, ప్రమాదవశాత్తు పేలుళ్లు జరగటం వల్ల ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రమాదకర పదార్థాల వాసనలు పీల్చటం వల్ల ఊపిరి తిత్తుల వ్యాధులకు లోనవుతున్నారు. పెద్ద కార్మికులు ప్రవేశించలేని చిన్న సొరంగాల్లోకి బాల కార్మికులను పంపుతున్నారు. ఫలితంగా వెన్నెముక గాయాలకు గురవుతున్నారు. నేరుగా నడవలేకపోతున్నారు. బాలికలు లైంగిక దోపిడీ గురికావటమే కాకుండా వ్యభిచారంలోకి లాగబడుతున్నారు. బాల కార్మిక (నిషేదం, నియంత్రణ) చట్టం1986లో ఈ చట్టం చేయబడింది. ఈ చట్టం 14 సంవత్సరాలు పూర్తి గాని పిల్లలను గుర్తించి, బాల కార్మికుల పని గంటలు, పని పరిస్థితులను నియంత్రించటం, ప్రమాదకరమైన పరిశ్రమల్లో బాల కార్మికులను ఉపయోగించకుండా నిషేధించటం ఈ చట్టం లక్ష్యం. ఈ చట్ట నిర్దేశాలు మాత్రం అమలు జరగటం లేదు. 14 సంవత్సరాల లోపు పిల్లలు అనేక పరిశ్రమల్లో బాల కార్మికులుగా పని చేస్తూనే ఉన్నారు.

బాల కార్మిక సవరణ చట్టం: 2016లో సవరించబడిన ఈ బాలకార్మిక చట్టం ఈ విధంగా పేర్కొంది. అన్ని వృత్తులలో పిల్లలచే పని చేయించటాన్ని నిషేధించటం, ప్రమాదర పనుల్లో, ప్రక్రియల్లో యుక్తవయస్కులు నిమగ్నమవ్వటాన్ని నిషేధించటంగా చెప్పింది. ఈ చట్టాన్ని ఉల్లంఘించిన యజమానులకు కఠినమైన శిక్షలు విధిస్తుంది.అనేక సార్లు సంప్రదింపులు జరిపిన తర్వాత చట్టంలో మరిన్ని సవరణలు చేస్తున్నట్లు భారత ప్రభుత్వం ప్రకటించింది. చైల్డ్ లేబర్ ( నిషేధం–, నియంత్రణ) సవరణ నియమాల కింద నిబంధనలు ఇలా ఉన్నాయి. పిల్లలు, కౌమార దశలో ఉన్న కార్మికుల నివారణ, నిషేధం, పునరావాసాన్ని విస్తృతం చేయటం, పని గంటలు, పని పరిస్థితులకు సంబంధించి చట్టప్రకారం పని చేయటానికి అనుమతించబడిన కార్మికుల రక్షణ కల్పించటం. బాల కార్మికుల కోసం చేసిన కార్మిక చట్టాలు, వారి హక్కుల కోసం చేసిన చట్టాలు ఏవీ ఆచరణలో అమలు జరగటం లేదు. ప్రభుత్వాలు చట్టాలు చేయటానికే పరిమితం అవుతూ ఆచరణను పక్కన పెడుతున్నాయి. అసలు చట్టాల పట్ల పాలకులకు చిత్తశుద్ధే లేదు. అందువల్ల పాలక ప్రభుత్వాలు చేసిన చట్టాలు, బాల కార్మికులకు నిరుపయోగంగా మారాయి. చట్ట విరుద్ధంగా బాల కార్మికుల చేత పని చేయిస్తున్న ఫ్యాక్టరీల యజమానులు సంపన్న కుటుంబాల యజమానులు ఎటువంటి శిక్షలకు గురికావటం లేదు. పేదరికానికి, బాల కార్మిక వ్యవస్థకు అవినాభావ సంబంధం ఉంది. పేదరికం పోకుండా బాల కార్మిక వ్యవస్థ తొలగిపోదు. పేద కుటుంబాలు, తమ ఆర్థిక పరిస్థితుల వల్లే పిల్లలను పనులకు పంపుతున్నారు. పేదల ఆర్థిక పరిస్థితి మారితే, వారి పిల్లలు బాలకార్మికులుగా మారరు. అందుకు పేదలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలు పరిష్కారం కావాలి. గ్రామీణ పేదలకు భూమి పంపిణీ జరగాలి. ఫ్యాక్టరీల్లో కార్మికులకు భాగస్వామ్యం కల్పించాలి. గ్రామీణ, పట్టణ పేదలకు ఉపాధి కల్పించాలి. నిరుద్యోగ సమస్య పరిష్కారం కావాలి. పాలకుల వర్గ స్వభావం ఇందుకు విరుద్ధమైంది. గ్రామీణ, పట్టణ పేదలు ఐక్యంగా ఉద్యమించటం ద్వారా వాటిని సాధించుకోవాలి.

# అమరజీవి ఆత్మార్పణానికి మరో కోణం


అమరజీవి'గా ప్రాచుర్యం పొందిన పొట్టి శ్రీరాములు ఆమరణ దీక్ష చేసి, ఆత్మార్పణం చేసుకున్న నేపథ్యం గురించి భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ఆయన ఆమరణ నిరాహారదీక్ష ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసమే అనే మిగుల ప్రచారంలో ఉన్నా, దాని వెనక మద్రాసు నగర అంశం ప్రధానమని కొందరి అభిప్రాయము. రాష్ట్ర ఏర్పాటు అనేది చాలా తీవ్రమైన రాజకీయ సమస్యగా మారిపోగా, అలాంటి రాజకీయ సమస్య కోసం శ్రీరాములు దీక్ష చేయటానికి ప్రధానంగా మద్రాసు నగర భవిష్యత్తే అని పలు వ్యాసాలను బట్టి మరో కోణానికి బలం చేకూరు తున్నది. మహాత్మా గాంధీతో వ్యక్తిత్వానికి ప్రభావితులై, ఉద్యోగం వదిలి దాదాపు రెండు దశాబ్దాలు శ్రీరాములు సన్నిహితంగా మెదిలారు. జాతిపిత అహింస సిద్ధాంతాన్ని విశ్వసించి, పలుమార్లు ఆచరించి.. విజయం సాధించారు. అదే మార్గంలో దీక్ష చేయాలని నిర్ణయించారు. అస్పృశ్యతకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న సందర్భంగా.. తనకు ఎదురవుతున్న సవాళ్లను తెలియజేస్తూ శ్రీరాములు రాసిన లేఖకు సమాధానంగా గాంధీజీ స్వదస్తూరితో ఇచ్చిన జవాబు... 'అన్ని విధాలుగా ప్రచారాన్ని కొనసాగించు. కానీ ఇప్పుడే దీక్ష వద్దు' అని గాంధీ పేర్కొన్నారు. వివిధ రాష్ట్రాల్లో సత్యాగ్రహ ఉద్యమాలు చేస్తూ జైలుకెళ్లిన శ్రీరాములు బీహారు వంటి రాష్ట్రాల్లో కూడా సేవలు చేశారు. అనంతరం నెల్లూరులో దళితులకు ఆలయ ప్రవేశం, అస్పృశ్యత నివారణ మొదలైన వాటికోసం ప్రచారం, నిరాహార దీక్షలు చేసి విజయం సాధించారు. ఆంధ్ర రాష్ట్రం కోసం చేసిన 58 రోజుల ఆమరణ దీక్షకు ముందు శ్రీరాములు ఐదు సార్లు నిరాహార దీక్షలు చేశారు. "మద్రాసును కేంద్ర పాలిత ప్రాంతం చేయాలి" అని 1952 సెప్టెంబర్ 15వ తేదీన శ్రీరాములు నెల్లూరు నుంచి భాగవతుల లక్ష్మీ నారాయణకు ఒక లేఖ రాశారు. అందులో.. "ఆంధ్ర రాష్ట్ర సమస్య అనేక మందికి, అనేక పార్టీలకు, అనేక అభిప్రాయాలకు, అనేక భావాలకు అనేక రకాలుగా పుట్టిల్లు అయ్యింది. ప్రతి ఒక్కరి స్వార్థమూ వేర్వేరుగా ఉంది. ప్రత్యక్ష ఆర్థిక లాభాలున్నాయి. కాబట్టి అందరూ పరమార్థ దృష్టితో ఆలోచిస్తే తప్ప ఏకాభిప్రాయానికి రాలేరు. అధికారంలో ఉన్న మహా నాయకుల దృష్టి మార్చాలంటే సామాన్యం కాదు. ఇందుకు ఒక్కటే మార్గం కనబడుతోంది. నిష్కామ దృష్టితో, ద్వేష రహితంగా, నిశ్చింతగా ప్రాణాలర్పించటమే. ఇక ఈ సమస్యను ఉపేక్షించటం పాపమని నిన్నే (1952 సెప్టెంబర్ 14) అనిపించింది". తర్వాత 15 రోజులకు భీమవరంలో స్వామి సీతారాంను శ్రీరాములు కలిసి, లక్ష్మీనారాయణకు రాసిన లేఖను, దానితోపాటు పంపించిన 'ఆంధ్ర రాష్ట్రం' అనే వ్యాసాన్ని చూపించారు. వాటిని పరిశీలించిన స్వామి సీతారాం అక్టోబర్ 2వ తేదీన శ్రీరాములుకు తన స్పందన తెలియజేస్తూ లేఖ రాశారు. దీక్ష చేయాలన్న శ్రీరాములు నిర్ణయాన్ని అభినందిస్తూనే.. "ప్రస్తుతానికి మద్రాసు నగర భవిష్యత్తును గూర్చి పట్టుబట్టడం ఉచితం కాదు" అని సూచించారు. కానీ,



ఆయన సూచనను శ్రీరాములు అంగీకరించ లేదు. "మద్రాసు నగర భవిష్యత్తు నిర్ణయించే బాధ్యతను పండిట్ నెహ్రూకు అప్పగించటానికి వీలులేదు. మద్రాసు నగర పౌరులే ఆ నగరం భవిష్యత్తుని నిర్ణయించాలి. నా దీక్ష వలన మద్రాసు నగరంలోని తమిళ ప్రముఖుల్లో కొందరిలోనైనా హృదయ పరివర్తన ఏర్పడి.. మద్రాసు నగరాన్ని కేంద్ర పాలిత రాష్ట్రంగా ఏర్పరచడానికి వారు అంగీకరించగలరని నేను నమ్ముతున్నాను. ప్రజాభీష్టాన్ని అమలు జరపడమే పండిట్ నెహ్రూ వంతు" అని పేర్కొన్నారు. 1952 అక్టోబరు19వ తేదీన తన దీక్ష ప్రారంభించడానికి ముందు పత్రికలకు శ్రీరాములు ఒక ప్రకటన విడుదల చేశారు. అందులో.. "మద్రాసు నగర భవిష్యత్తు విషయమై మద్రాసు పౌరుల్లో ఏకాభిప్రాయం సాధించడానికి తీవ్రమైన కృషి జరగాలి" అని పేర్కొన్నారు. దీక్షకు ఐదు రోజుల ముందు మద్రాసు పౌరులకు చేసిన విజ్ఞప్తిలో ఆయన ఇలా పేర్కొన్నారు.. "ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయాలని తగినంత ప్రచారం, ఆందోళన, లెక్కల సేకరణ మొదలైనవి ఇప్పటికే జరిగాయి. 1916లోనే ఆంధ్రోద్యమ ప్రచారం ముమ్మరం కావటంతో ప్రత్యేకాంధ్ర రాష్ట్ర స్థాపన సమస్య అందరి దృష్టినీ ఆకర్షించింది. దానివలన కలిగిన తక్షణ ఫలితం అనిబిసెంటు అధ్యక్షతన 1917 డిసెంబరులో కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ మహాసభలో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘాన్ని ఏర్పాటు చేయడం. 'ఆ రాష్ట్ర కాంగ్రెసు సంఘం మదరాసు నగరం మీద తక్కిన మదరాసు రాష్ట్ర కాంగ్రెసు సంఘంతో సమానంగా హక్కు కలిగి ఉంటుంది' అని ఒక తీర్మానం కూడా ఆ సందర్భంగా ఆమోదించబడింది." ఆయనదీక్షను చేపట్టాక... విరమించడానికి రెండు షరతులు పేర్కొన్నారు. 1) మద్రాసు నగర భవిష్యత్తు విషయమై మద్రాసు పౌరుల్లో ఏకాభిప్రాయం ఏర్పడటం. 2) భారత ప్రభుత్వం రాజ్యాంగం లోని 3వ ఆర్టికల్ కింద ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించటం. " పొట్టి శ్రీరాములు దీక్ష వెనుక లక్ష్యం గురించి ఆయన మేనల్లుడు ఎన్ఆర్ గుప్తా మాటల్లో.. "మద్రాసు ఉమ్మడి సొత్తుగా ఉండాలని ఆయన అనుకుంటూ వచ్చారు. మద్రాసు మన సొత్తు కావచ్చు. అయితే, వాళ్లు (తమిళులు) మనం చాలా కాలంగా కలసి ఉంటున్నాము. అలాంటప్పుడు మనల్ని వాళ్లు వెళ్లిపొమ్మంటే ఎంత కష్టపడతామో.. వాళ్లను మనం వెళ్లిపొమ్మన్నా అంత కష్టపడతారు. అందువల్ల ఉమ్మడిగా నగరం చేస్తే బాగుంటుందన్నారు." "మరి నిర్వివాద ప్రాంతాలతో చాలామంది రాష్ట్రం కావాలంటున్నారు కదా! అంటే.. 'మనం మద్రాసు ఎందుకు వదులు కోవాలి? వేరేచోటకు వెళ్లి మట్టిలోను, ఇటుకల్లోను రూ. 15–20 కోట్లు ఎందుకు పోసు కోవాలి? ఇంత డబ్బు ఎందుకు వృధా చెయ్యాలి? త్వరగా రాష్ట్రం వస్తుందని ఉన్న హక్కు ఎవరైనా వదులు కుంటారా? అసలు ఆ మాటకు వస్తే మద్రాసుపై మనకు ఎక్కువ హక్కు ఉంది. ఇదంతా గుర్తించే ధార్ కమిటీ మద్రాసును ప్రత్యేక రాష్ట్రం చెయ్యాలని న్యాయంగా తీర్పు చెప్పింది. మన రాజధాని ఈ నగరంలో వద్దు అని అంతా అంటే నేను ఏమంటా? ఆంధ్ర రాష్ట్రపు రాజధాని వేరేచోట పెట్టుకోవచ్చు. అయితే, ఈ వ్యవహారాన్ని సామరస్యంతో పరిష్కరించుకోవాలి." అయితే, మద్రాసు కోసం ఎందుకు ఉపవాసం చేయటం, విడిచి పెట్టవచ్చు కదా? అని తాను అడిగానని, అందుకు శ్రీరాములు స్పందిస్తూ.. "నేను చచ్చిపోవాలని చెయ్యడం లేదు. మనకు న్యాయమైన హక్కు ఉన్నదనటం కోసం చేస్తున్నాను. అదివస్తే సంతోషిస్తాను. రాకపోతే చచ్చిపోతాను. నేను పోతే దీన్ని సాధించటానికి ఎవరికైనా అవకాశం ఉండవచ్చు" అన్నారని గుప్తా తెలిపారు. (ఆంధ్ర పత్రిక: 18 డిసెంబర్ 1952) ప్రకాశం పంతులు మాటల్లో చెప్పాలంటే.. "ఉపవాసం చెయ్యడానికి ఎవ్వరూ స్థలం ఇవ్వకపోతే అట్టలు కట్టుకొని, వీధుల్లో తిరిగి ప్రాణాలైనా అర్పిస్తానన్న పట్టుదల గల మనిషి శ్రీరాములు". ఆయనకు ఆశ్రయం ఇచ్చేందుకు బులుసు సాంబమూర్తి ముందుకు వచ్చారు. పొట్టి శ్రీరాములు 1952 అక్టోబర్ 19వ తేదీన బులుసు సాంబమూర్తి ఇంట్లో ఆమరణ దీక్ష ప్రారంభించారు. 1952 అక్టోబర్ 19వ తేదీ నుంచి డిసెంబర్ 15వ తేదీ వరకు ఆమరణ నిరాహార దీక్ష చేశారు. 57వ రోజు ఈ లోకాన్ని వదిలి వెళ్ళారు. తన ఆశయసాధనలో ప్రాణాలర్పించి అమరజీవి అయ్యాడు. డిసెంబర్ 16వ తేదీన రెండెడ్ల బండి మీద కట్టిన రథంపై శ్రీరాములు అంతిమ యాత్ర జరిగింది. మద్రాసు లేకుండా ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు డిసెంబర్ 19వ తేదీన లోక్‌సభలో ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ప్రకటించారు. ఈ మేరకు వాంఛూ కమిటీని ఏర్పాటు చేశారు. 1953 అక్టోబర్ 1వ తేదీన కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. 2008 మే 22వ తేదీన నెల్లూరు జిల్లా పేరును శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# నిజాం సంస్థానాన్ని ఇండియన్ యూనియలో విలీనం చేసిన ఘనుడు

సర్దార్ వల్లభభాయ్ పటేల్ పేరు వినగానే– దేశ స్వాతంత్ర్యం అనం తరం స్వదేశీ సంస్థానాల విలీనం అంశం ఎవరికైనా గురుకొస్తుంది. 1948 సెప్టెంబర్ 13న హైదరాబాద్ నిజాం పైకి భారత సైన్యంతో దాడి చేయించి, రజాకార్లను పారద్రోలి, ఆ సంస్థానాన్ని ఇండియన్ యూనియ లో విలీనం చేసిన పటేల్ ఘనత అందరికీ స్ఫురణకు వస్తుంది. నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణకు విముక్తి కలిగించి, మీర్ ఉస్మాన్ ఆలీఖాన్‌ను లొంగ దీసుకున్న మహా సాహసి మన 'సర్దార్'. 'ఉక్కుమనిషి'గా దేశ ప్రజ లంతా కీర్తించిన ఆయనను సెప్టెంబర్ 17 తెలంగాణ విలీన సందర్భంగా గుర్తు చేసుకోవాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. 1875 అక్టోబర్ 31న గుజరాత్‌లోని నడియాలో పటేల్ జవేరి భాయ్, లాడ్ దంపతులకు నాలుగవ సంతానంగా జన్మించారు. భారతదేశంలో కలిసేందుకు విముఖంగా ఉన్న, విభేదిస్తున్న పలు రాష్ట్రాలను జాతీయవాది అయిన పటేల్ ఒప్పించి, ఏకం చేసి భారతదేశంలో ఐక్యం చేసిన నేపథ్యంలో ఆయన్ను భారత దేశ ఉక్కు మనిషి (ఐరన్ మ్యాన్ ఆఫ్ ఇండియా) అని కూడా పిలుస్తుంటారు. ఇంట్లో అన్నలు తనపై అధికారం చెలాయించిన క్రమంలో ఆయన తరుచూ ఎదురు తిరిగేవారు. ఆ మనస్తత్వ ప్రభావమే పెద్దయ్యాక ఆయనలో స్పష్టంగా కనిపించింది. బాల్యంలో ఆకతాయిగా తిరుగుతూ చదువుపై అంతగా ధ్యాస పెట్టని పటేల్ ఏళ్ల వయసులో మాత్రం ఆంగ్లభాషపై మమకారం పెంచుకున్నారు. నాలు గేళ్లు కష్టించి మెట్రిక్యులేషన్ పూర్తి చేశాక, జిల్లా ప్లీడర్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి న్యాయవాద వృత్తిని చేపట్టారు. లండన్ వెళ్లి 'బారిస్టర్' చదవనిదే తనకు గౌరవం దక్కదని భావించి, మూడేళ్ళు శ్రమించి తగిన ధనాన్ని సంపా దించారు. సోదరుడు విఠల్ భాయ్ పటేల్ కోరికపై తాను సంపాదించిన డబ్బుతో అతడిని బారిస్టర్ చదివించారు. అన్న తిరిగి వచ్చాక, మళ్లీ సంపాదించిన డబ్బుతో లండన్ వెళ్లి బారిస్టర్ పూర్తి చేశారు. తాను చదివిన విద్యా సంస్థలో ఉత్తమ విద్యార్థిగా 57 పౌనుల బహుమానాన్ని పొందారు. స్వదేశం వచ్చాక సూటు, బూటు, హ్యాటు ధరించి అహమ్మదాబాద్ లో గొప్ప క్రిమినల్ లాయర్‌గా పేరుగాంచారు. లో ఒకరోజు స్నేహితులతో కలిసి క్లబ్లో పేకాడుతున్న సమయంలో గాంధీజీ అక్కడికి వచ్చి, జాతీయ పాఠశాలను నెలకొల్పేందుకు సహకరించాలని కోరారు. అపుడు గాంధీజీ వైపు పటేల్ కన్నెత్తైనా చూడలేదు. అయితే, అదే ఏడాది గాంధీజీ అధ్యక్షత వహించిన గుజరాత్ కాంగ్రెస్ సభకు పటేల్ కార్యదర్శిత్వం వహించాల్సి వచ్చింది. అపుడు మహాత్ముని ప్రభావంతో పటేల్ జీవితం దేశానికి అంకితమైంది. 1918లో కైరా జిల్లాలో కరవు కారణంగా పన్ను మినహా యింపు ఇవ్వాలని రైతులు చేసిన విజ్ఞప్తిని బ్రిటిష్ ప్రభుత్వం పట్టించు కోలేదు. కైరా సత్యాగ్రహాన్ని పటేల్ విజయ వంతంగా పూర్తి చేయగా, తనకు సరైన అనుచరుడు,



కార్యదీక్షా పరుడు లభించాడని గాంధీ ప్రశంసించారు. ఆ తర్వాత అహమ్మదాబాద్ మున్సిపల్ చైర్మన్ గా 1928లో బార్డోలీ సత్యాగ్రహ సారథిగా, 1931లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా, 1932లో క్విట్ ఇండియా ఉద్యమంలో పటేల్ చురుకైన పాత్ర నిర్వహించారు. దేశ విభజన సమయంలో, భారత రాజ్యాంగ నిర్మాణంలో సంస్థానాల విలీనంలో పటేల్ నాయకత్వ పటిమ ఉపయోగపడింది. గాంధీజీ సహచరుడిగా, జైలులో ఆయనకు సంరక్షకునిగా వ్యవహరించిన పటేల్ వాస్తవ దృక్పథంతో ఆలో చిస్తూ, అరుదైన వ్యక్తిత్వంతో దేశానికి సేవలం దించారు. ఒకసారి కోర్టులో వాదిస్తున్న సమయంలో ఆయనకు టెలిగ్రాం రాగా, దానిని చదువుకుని కొద్దిసేపు కళ్లు మూసుకొని, ఏమీ కానట్లు తన వాదనను కొనసాగిం చారు. ఆ తర్వాత అందరికీ తెలిసింది ...ఆయన భార్య మరణించినట్లు టెలిగ్రాంలో వర్తమానం ఉందని. దేశ విభజన వేళ– 'కుళ్లిన అవ యవాన్ని ఖండించి, మిగిలిన శరీరాన్ని కాపాడడమే మన కర్తవ్యం. దేశ విభజ నకు ఒప్పుకోకుంటే స్వాతంత్ర్యం వచ్చే అవకాశమే ఉండదు. మొత్తాన్ని కోల్పోవడం కంటే కొంత వదులుకోవడానికే నేను ఇష్టపడతాను' అని ఆయన చెప్పేవారు. బార్డోలి సత్యాగ్రహం సందర్భంగా... 'తక్కువ మాట్లాడండి, ఎక్కువ సాధించండి, విప్లవం.. అని కేకలు వేయకండి, అలా కేకలు వేసే నాయకులకు కొదవ లేదు. క్రమశిక్షణాశీలురైన అనుచరులు లేనిదే పోరాటం విజయవంతం కాదు. మంచి సైనికులుగా తయారుకండి' అని పటేల్ పిలుపు నిచ్చారు. కాగా, జాతీయోద్యమ సమయాన పటేల్ నెహ్రూతో విభేదించారు. 1938 నాటి కాంగ్రెస్ సదస్సులో నెహ్రూ ప్రవచించిన సోషలిజాన్ని పటేల్ వ్యతిరేకించారు. సంస్థానాల విలీనంలో నెహ్రూ శాంతి కాముకతను కాదని, సైనిక చర్యలు చేపట్టి సర్దార్ విజయం సాధించారు. పాకిస్తాన్ కు 55 కోట్ల రూపాయలు ఇవ్వరాదని నెహ్రూతో వాదించారు. తొలి రాష్ట్రపతి ఎన్నికలలో నెహ్రూ రాజగోపాలా చారిని సమర్థించగా, పటేల్ రాజేంద్ర ప్రసాద్ ను ప్రతిపాదించి సఫలీకృతులైనారు. భారత రాజ్యాంగం డ్రాఫ్టింగ్ కమిటీ అధ్యక్షునిగా అంబేద్కర్‌ను నియమించడంలో పటేల్ కీలక పాత్ర పోషించారు. 1950లో కాంగ్రెస్ అధ్యక్షునిగా నెహ్రూ కృపలానీని సమర్థించగా, పటేల్ పురుషోత్తమ్ దాస్ టాండన్ ను గెలిపించారు. కేంద్ర హోం మంత్రిగా, ఉప ప్రధానిగా 1947 నుండి 1950 డిసెంబర్ 15న మరణించే వరకు పదవిలో ఉన్నారు. పటేల్ సేవలకు గుర్తింపుగా 1991లో 'భారతరత్న' పురస్కారం ప్రకటించింది. అఖండ భారతావని సమగ్రతకు సమైక్యతకు చిత్త శుద్ధితో కృషి సల్పిన సర్దార్ పటేల్ ఖ్యాతిని అంతర్జాతీయంగా చిరస్థాయిగా నిలపాలని నరేంద్రమోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు భారీ పటేల్ విగ్రహం ఏర్పాటుకు సంకల్పించి శ్రీకారంచుట్టారు. విగ్రహాన్ని గుజరాత్‌లో నర్మదానది మధ్యలో సర్దార్ సరోవర్ డ్యాంకు మూడు కిలోమీటర్ల దూరంలో నిర్మించేందుకు నిర్ణయించి నరేంద్రమోడీ శంకుస్థాపన చేశారు. ఈ విగ్రహం నిర్మాణం అక్టోబర్ 2014లో ప్రారంభించి అక్టోబర్ 2018 లో అంటే 4 సంవత్సరాల కాలంలోనే పూర్తి చేశారు. ఐక్యతా ప్రతిమను సర్దార్ వల్లభభాయి పటేల్ 143వ జయంతి సందర్భంగా 2018 అక్టోబర్ 31వ తేదీన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించి జాతికి అంకితం చేశారు. గుజరాత్‌లో 182 నియోజక వర్గాలున్న నేపథ్యంలో పటేల్ విగ్రహం ఎత్తు 182 మీటర్లు ఉండేట్లుగా నిర్మించారు. ఈ విగ్రహం ఎత్తు 597 అడుగుల ఎత్తుతో 19వేల చదరపు కిలోమీటర్ల వ్యాసార్థంలో 3000 కోట్ల భారీ ఖర్చుతో పటేల్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. దీని కోసం 75వేల క్యూబిక్ మీటర్ల కాంక్రీట్, 5వేల 700 టన్నుల ఉక్కు, 18వేల 500 టన్నుల స్టీలు రాడ్లు, 22వేల 500 టన్నుల రాగి షీట్లు వినియోగించారు. 2500 మందికి పైగా కార్మికులు పనిచేశారు. అమెరికాలోని స్టాట్యూ ఆఫ్ లిబర్టీ విగ్రహానికి రెండింతలు పెద్దదియైన సర్దార్ పటేల్ ఐక్యత స్మారక చిహ్నం ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన విగ్రహం కావడం భారతీయులకు గర్వకారణం.

సూర్య

ఆదివారం 15 డిసెంబర్ 2024

# డైట్,కాస్మోటిక్ చార్జీల పెంపు ప్రారంభోత్సవం







**రామాయంపేట,డిసెంబర్14(సూర్యరేఖ)** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పిల్లలకు అందించే డైట్,కాస్మోటిక్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా శనివారం రామయంపేట మున్సిపల్ పట్టణంలోని షెడ్యూల్ కులాల బాలికల వసతిగృవం నందు పాఠశాల, కళాశాలలో పథకాన్ని ప్రారంభించి,డైట్ మెనూ చాట్ రామాయంపేట మున్సిపల్ కమిషనర్ దేవేందర్,జిల్లా డెవలప్మెంట్ ఆఫీసర్ శశికళ,వార్డెన్ బూలత ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎం.దేవేందర్,జిల్లా డెవలప్మెంట్ ఆఫీసర్ శశికళ వార్డెన్ భూలత, ప్రభుత్వ అధికారులు విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాస్టల్ విద్యార్థినిలు పాల్గొన్నారు.

# అట్టహాసంగా మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారం





**మార్కెట్ అభివృద్ధికి కోసం తన వంతు కృషి..**
**ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**
**మార్కెట్ కమిటీ చైర్మన్ గా గురునాథ్ రెడ్డి,వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్**

**ఇబ్రహింపట్నం,డిసెంబర్ 14** ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. శనివారం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మల్లారెడ్డి రంగారెడ్డి హాజరైనారు. ముందుగా ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తా నుండి మార్కెట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ గా కంబాలపల్లి గురునాథ్ రెడ్డి,వైస్ చైర్మన్ గా మంకాల కరుణాకర్,డైరెక్టర్ల మహేష్ గౌడ్,కరుణాకర్ రెడ్డి,మల్లిక, లింగస్వామి యాదవ్, రాఘవేందర్ రెడ్డి,నరసింహ, ఎల్లేష్, పాండు, రాజు,శ్రీశైలం యాదవ్, అక్బర్, శివకుమార్, పాలకవర్గ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మార్కెట్ కమిటీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలతోపాటు సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తున్నారని పేర్కొన్నారు రైతులకు సేవ చేసే భాగ్యం నూతన పాలక వర్గం సభ్యులకు దక్కిందని, బాధ్యతగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి,డీసీసిబీ కొత్త కురుమ సత్తయ్య,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూధన్ రెడ్డి, మున్సిపాలిటీ చైర్మన్లు కప్పరి స్రవంతిచందు,మర్రి నిరంజన్ రెడ్డి,మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు,ధనరాజ్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు అండగా ప్రభుత్వం






## ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం..

## రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్,డిసెంబర్14** తెలంగాణ ప్రభుత్వం పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఎంతగానో కృషి చేస్తుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. ఈ మేరకు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం జరుగుతుందని వివరించారు. ప్రభుత్వ హాస్టళ్ళు,అన్ని గురుకులాల్లో డైట్,కాస్మోటిక్ ఛార్జీలు 40 శాతం పెంచిన సందర్భంగా శంషాబాద్ లోని బీసీ బాలుర సంక్షేమ హాస్టల్ ను సందర్శించి,విద్యార్థుల యోగ క్షేమాలను ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ...సీఎం రేవంత్ రెడ్డి ఎంతో ముందు చూపుతో హాస్టళ్లల్లో విద్యార్థులకు మెనూ చార్జీలు పెంచడం జరిగిందన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా విద్య బోధనను చేపడుతున్నట్లు వివరించారు. విద్య వ్యవస్థను పటిష్టం చేయడానికి తీసుకోవాల్సిన అన్ని చర్యలపైన రేవంత్ సర్కార్ దృష్టి సారించిందని వివరించారు. పేద విద్యార్థులు నిర్భయంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవచ్చని వివనించారు. అనంతరం ఎమ్మెల్యే అధికారులు, విద్యార్థులతో కలసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కార్యదర్శి ఎస్ఏఎం రిస్వి, జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి, అధికారులు ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభం కాని బీటీ రోడ్డు నిర్మాణ పనులు



**నిజాంపేట,డిసెంబర్14(సూర్యరేఖ)** మండల పరిధిలోని కాసింపూర్ తాండ నుండి తిప్పనగుల్ల గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనుల కొరకై ఒక కోటి 60 లక్షల రూపాయలు మంజూరు కాగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు చేతుల మీదుగా బీటీ రోడ్డు పనులకు భూమి పూజ చేయడం జరిగింది. భూమి పూజ చేసి 20 రోజులు గడుస్తున్న పనులు ప్రారంభించకపోవడం లేదని తాండావాసులు ఆరోపిస్తున్నారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం తాండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటుచేసి అభివృద్ధి చేయాలనే కృతనిత్యంతో ఉంటే సదర్ కాంట్రాక్టర్ రోడ్డు పనుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామ తాండవాసులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా అధికార పార్టీ నాయకులు రోడ్డు సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలి గ్రామస్తులు వేడుకుంటున్నారు.

## ఏబీవీపీ 43వ రాష్ట్ర మహాసభల గోడ పత్రిక ఆవిష్కరణ..



**ఇబ్రహీంపట్నం,డిసెంబర్14(సూర్యరేఖ)**అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఇబ్రహింపట్నం శాఖ ఆధ్వర్యంలో స్థానిక బిసి హాస్టల్ ముందు ఏబీవీపీ 43వ మహాసభల గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ దొంతగొని శివ కృష్ణ మాట్లాడుతూ... అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ప్రపంచంలోనే అతిపెద్ద స్టూడెంట్ ఆర్గనైజేషన్ అన్నారు. వ్యక్తి నిర్మాణం ద్వారానే జాతీయ పునర్నిర్మాణం సాధ్యం అనే ఉద్దేశ్యంతో పనిచేస్తూ వివేకానందుని స్ఫూర్తితో, అంబేద్కర్ ఆశయ సాధనలో విద్యార్థులను జాతీయవాదులుగా చేస్తున్న విద్యార్థి సంఘం అన్నారు. అన్ని రంగాల విద్యార్థుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అనునిత్యం పనిచేస్తూనే, ఎన్నో విద్యార్థి నిర్మాణాత్మక కార్యక్రమాలను నిత్యం చేస్తూనే,సామాజిక ఉద్యమాలను కూడా నిర్వహిస్తుందని అన్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది ఏబీవీపీ 43వ తెలంగాణ రాష్ట్ర మహాసభలు సిద్దిపేటలో డిసెంబర్ 23,24,25 తేదీలలో నిర్వహించడం జరుగుతుంది. ఈ రాష్ట్ర మహాసభలలో తెలంగాణలో నెలకొని ఉన్న విద్యారంగ,రాష్ట్ర,నిరుద్యోగ సమస్యలపై తీర్మానాల ప్రవేశపెట్టి ఉద్యమ కార్యచరణ ప్రకటించడం జరుగుతుందని,ఈ మహాసభలకు విద్యార్థులు, మేధావులు,నిరుద్యోగులు విచ్చేసి విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఎస్ హైద్రాబాద్ కన్వీనర్ గుంజ నవీన్, హైద్రాబాద్ టెక్నికల్ సెల్ కో-కన్వీనర్ వడ్లపల్లి చరణ్, తరుణ్, హేమంత్,కార్తీక్, సింహాద్రి,విశాల్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## హస్నాబాద్ దర్గా హుర్స్ ఉత్సవాలకు సీఐకి ఆహ్వానించిన కాంగ్రెస్ నాయకులు



**అందోల్,డిసెంబర్14(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం హస్నాబాద్ గ్రామంలో నిర్వహించే శంషర్ తబ్రేజ్ జాతర మహొత్సవాలకు సిఐని ముఖ్య అతిథిగా హాజరుకావాలని హస్నాబాద్ కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ జీ. విట్టల్ ఆహ్వానించారు. ఆహ్వానించిన వారిలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్,నాయకులు పుర్ర నర్సింలు ముదిరాజ్,సంగమేష్,ముదేళ్ల విఠల్ తదితరులు ఉన్నారు.

## బుద్వేల్ శ్రీ అయ్యప్ప స్వామి సేవా సమితి బుద్వేల్ నూతన కార్యవర్గం ఎన్నిక..



**రాజేంద్రనగర్,డిసెంబర్14**శ్రీ అయ్యప్ప స్వామి సేవా సమితి బుద్వేల్ నూతన కార్యవర్గంను శనివారం ఏర్పాటు చేశారు. కమిటీ అధ్యక్షుడు బీ.దేవేందర్ గౌడ్, ఉపాధ్యక్షులు ఎస్.చెన్నారెడ్డి,ఆర్.రాకేష్ గౌడ్,కే.నరేష్ గౌడ్, ఎం.నిరంజన్ గౌడ్,ప్రధాన కార్యదర్శి సిహెచ్. ఇంద్రాసేన రెడ్డి,సంయుక్త కార్యదర్శి పి.శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి బీ.అనిల్ రెడ్డి,ఆర్గనైజర్లు డి.రాజు యాదవ్, కే.సాయిరామ్ గౌడ్,ఆర్.ధన్‌రాజ్, జీ.హరికిరన్ గౌడ్,వీ.వెంకట్‌రెడ్డి,జీ.నిఖిల్ కుమార్, ఎగ్జిక్యూటీవ్ సభ్యులు ఎం.నాగరాజు, డి.రాజ్ కుమార్ యాదవ్,డి.జగదీష్ యాదవ్,పి.మోహన్, సత్య సాయిరాం గౌడ్, సలహదారులు పి.దేవేందర్ గౌడ్, పి.హరిచరణ్ గౌడ్,పి.శ్రీకాంత్,వీ.కృష్ణ తదితరులు ఎన్నికయ్యారు.

# గురుకులాల ప్రక్షాళనకు చిత్తశుద్ధితో ఉన్నాం





**సీఎం రేవంత్‌రెడ్డి**


**రంగారెడ్డి,డిసెంబర్ 14** గురుకులాలు అంటే బహుముఖ ప్రతిభకు కేంద్రాలు అనే గుర్తింపు తీసుకురావాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.రంగారెడ్డి జిల్లా చిలుకూరులో గురుకుల పాఠశాలను ఆయన సందర్శించారు. గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో కామన్ డైట్‌ను ప్రారంభించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ గురుకులాలు,హాస్టళ్లలో ఒకే విధమైన మెనూ అమలు చేస్తున్నారు.పెంచిన డైట్ ఛార్జీలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్త మెనూ రూపొందించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం మాట్లాడారు గురుకులాల వ్యవస్థను పీవీ నరసింహారావు హయాంలో తీసు కొచ్చారని గుర్తుచేశారు.ఇటీవలే డైట్ ఛార్జీలు పెంచారన్నారు. గురుకులాల బాట కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నామని చెప్పారు.పాఠశాలల్లోని విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసే కార్యక్రమాలు బాగున్నాయని చెప్పారు."టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం,మాజీ డీజీపీ మహేందర్‌రెడ్డి ఒకప్పటి గురుకులాల విద్యార్థులే. వీటిలో చదివి ఎందరో ఉన్నతస్థాయికి వెళ్లారు. ప్రైవేటు స్కూళ్లు వచ్చాక కొంత వరకు గురుకులాల ప్రభ తగ్గింది.వీటి ప్రక్షాళన కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది.పదేళ్లుగా భారాస సర్కారు డైట్ ఛార్జీలు



పెంచలేదు.మేం అధికారంలోకి వచ్చాక 40 శాతం పెంచాం.16 ఏళ్లలో కాస్మోటిక్ ఛార్జీలు పెంచలేదు.40 శాతం డైట్ ఛార్జీలు,200 శాతం కాస్మోటిక్ ఛార్జీలు పెంచడం చరిత్ర ఆర్థిక ఇబ్బందుల వల్ల పిల్లలను హాస్టళ్లలో చేరుస్తున్నారు. మనల్ని నమ్మి తల్లిదండ్రులు ఇక్కడికి పంపిస్తున్నారు. విద్యార్థుల మృతిపై మనం ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం, సిబ్బందిపై ఉంది.ప్రతి నెల 10వ తేదీ లోపు గ్రీన్ ఛానల్ ద్వారా అన్ని విద్యాసంస్థలకు సంబంధించిన నిధులు వస్తాయి" అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

## అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొన్న కంటెస్టెంట్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి








**రాజేంద్రనగర్,డిసెంబర్14**స్వామియే శరణమయ్యప్ప. హరి హరి వాసనే..శరణమయ్యప్ప అంటూ వేలాదిమంది అయ్యప్ప స్వాముల శరణు ఘోషతో రాజేంద్రనగర్ నియోజకవర్గం మార్మోగింది.శంషాబాద్ మండలం గొల్లపల్లి,బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్, మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో నిర్వహించిన పలు అయ్యప్ప స్వామి 18వ మహా పడిపూజ సర్వంగా సుందరంగా రంగురంగుల పువ్వులతో అలంకరించి ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీ విఘ్నేశ్వర,శ్రీ సుబ్రమణ్యస్వామి,శ్రీ అయ్యప్ప చిత్రపటాలకు ప్రత్యేక పూజలు చేశారు.శ్రీ అయ్యప్ప స్వామి విగ్రహానికి పాలాభిషేకం,నెయ్యాభిషేకం నిర్వహించారు. అయ్యప్ప స్వామి నామస్మరణతో ఆ ప్రాంతమంతా మారుమోగింది. అయ్యప్ప స్వామి 18వ మహా పడిపూజ కార్యక్రమాలలో రాజేంద్రనగర్ నియోజకవర్గం కంటెస్టెంట్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని అయ్యప్ప స్వామి అభిషేకం, అలంకరణ, ప్రత్యేక పూజ చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని అయ్యప్ప స్వామిని కోరుకున్నానని తెలిపారు. ప్రజల మీద అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఉండాలని తెలిపారు.స్వామివారి పడిపూజ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలపై అయ్యప్ప స్వామివారి కృప, చల్లనిచూపు తప్పక ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,నాయకులు సన్నిధానం స్వాములు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ సలహదారుడు వేం నరేందర్ రెడ్డిని కలిసిన కొండకళ్ల నాగేందర్ రెడ్డి





**రాజేంద్రనగర్,డిసెంబర్14** రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన కొండకళ్ల నాగేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కొండకళ్ల నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ బలోపేతానికి శ్రమిస్తానన్నారు.ఈ మేరకు ప్రభుత్వం చేపట్టిన అన్ని సంక్షేమ పథకాలనుప్రజలకు వివరించడం జరుగుతుందని వెల్లడించారు.ప్రభుత్వ పథకాలను ఒక బాధ్యతతో ప్రజలకు అందించే ఆలోచనతోనే ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను గ్రామ గ్రామాన ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ చేస్తున్న తప్పుడు ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రఘునాథ రెడ్డి,మహిపాల్ యాదవ్,రాజన్,శ్రీహరి గౌడ్,శ్రీకాంత్ రెడ్డి, ముష్రాఫ్, షబాజ్,ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మన సాక్షి గొంతుక జర్నలిస్టును సన్మానించిన బ్రహ్మసూత్ర మరకత శివాలయ ఆలయ కమిటీ..



**శంకర్‌పల్లి,డిసెంబర్14(సూర్యరేఖ)** శంకర్‌పల్లి మండల చందిప్ప గ్రామ శివారులో చాళుక్య రాజులు వెయ్యి ఏళ్ల క్రితం స్థాపించిన మహిమగల శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో శనివారం మండల,మున్సిపాల్టీకి చెందిన వివిధ పత్రికల జర్నలిస్టులు స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు.ఆలయ అర్చకులు ప్రమోద్ జర్నలిస్టులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మన సాక్షి గొంతుక జర్నలిస్టు గండేటి రాజేష్ గౌడ్ ను,వివిధ పత్రికల జర్నలిస్టులను స్వామివారి శేష వస్త్రంతో సన్మానించి,స్వామి వారి చిత్రపటాలను బహుకరించారు.స్వామికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేస్తామని జర్నలిస్టులు తెలిపారు.అభయానికి మారుపేరుగా నిలిచే మరకత లింగేశ్వరుడు ఆరోగ్య దైవమని ఆల్ ఇండియా ప్రచార కమిటీ చైర్మన్ దయాకర రాజు స్వామి అన్నారు.మరకత శివుడి ఆశీస్సులతో ప్రజలు సుఖ శాంతులతో ఉండాలన్నారు.ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని, దేవాలయాలు ప్రశాంతతకు నిలయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి,గౌరవ అధ్యక్షులు సదానందం గౌడ్,అన్నదాన కార్యక్రమ చైర్మన్ దర్శన్ గౌడ్,వైస్ చైర్మన్ శేఖర్,కమిటీ సభ్యులు హనుమంతు,గోపాల్,వెంకటస్వామి,లీలావతి, జనార్ధన్ పాల్గొన్నారు.

## కేసీఆర్ పాలన మళ్లీ రావాలని ప్రజలు కోరుకుంటున్నారు..

**కాంగ్రెస్ అబద్ధపు హామీలతో విసిగిపోయిన ప్రజలు..**

**రాష్ట్రంలో అస్తవ్యస్తంగా కాంగ్రెస్ పాలన..**


**కాంగ్రెస్ పాలనలో కేసీఆర్‌ను గుర్తు చేసుకుంటున్న ప్రజలు..**

**బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు పి.కార్తీక్ రెడ్డి**

**గండిపేట్,డిసెంబర్14** భారత రాష్ట్ర సమితి పార్టీ పట్ల ప్రజల్లో నేటికీ నమ్మకం సన్నగిల్ల లేదని,ప్రజల సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర యువ నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు.మణికొండ మున్సిపల్ పరిధిలోని భారత రాష్ట్ర సమితి పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయడానికి బొడ్డు శ్రీధర్ ఆయన మిత్ర బృందంను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కార్తీక్‌రెడ్డి పార్టీలో చేరిన వారికి ఖండువా కప్పి ఆహ్వానించారు.అనంతరం కార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ పాలనలో ప్రజలు విసిగిపోయారని అన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి పాలనను చూసిన ప్రజలు బీఆర్ఎస్ హయాంలోనే బాగుండేదని గుర్తు చేసుకుంటున్నారన్నారు.కాంగ్రెస్ పాలనలో అన్నివర్గాల ప్రజలు తీవ్రంగా నష్టపోయారని గుర్తు చేశారు.ప్రజల నుంచి వ్యతిరేకత ప్రారంభమైందని,త్వరలోనే అది ఉప్పెనై కాంగ్రెస్ పార్టీని,ప్రభుత్వాన్ని దహిస్తుందని జోష్యం చెప్పారు.పార్టీలో చేరిన నాయకులందరూ సమన్వయంతో పనిచేసి బీఆర్ఎస్ బలోపేతానికి శ్రమించాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వ అబద్ధపు హామీలతో ప్రజలు విసిగిపోయారని పి. కార్తీక్ రెడ్డి మండిపడ్డారు.తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిగా నిర్వహిస్తున్న పాలనను ప్రజల ముందు ఎండగట్టేందుకు బీఆర్ఎస్ ఉద్యమి స్తోందన్నారు.రానున్న కాలంలో రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనని అని స్పష్టం చేశారు.ప్రజల కోసమే బీఆర్ఎస్ పని చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## యూనిఫాం డైట్ మెనూ ప్రారంభించడం అభినందనీయం..


**శ్రీనివాస సేవా సమితి చైర్మెన్ పెండ్యాల సాయిమాలిక్**





**రాజేంద్రనగర్,డిసెంబర్14** తెలంగాణ ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం యూనిఫాం డైట్ మెనూ ప్రారంభించి ఎంతో సహాయం చేస్తుందని శ్రీనివాస సేవా సమితి చైర్మెన్ పెండ్యాల సాయిమాలిక్ అన్నారు.రాజేంద్రనగర్‌లోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్ సొసైటీ ఐఐటీ స్టడీ సెంటర్ యూనిఫాం డైట్ మెనూ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పెండ్యాల సాయిమాలిక్ హాజరయ్యారు.ఈ సందర్భంగా పెండ్యాల సాయిమాలిక్ మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు.పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం చేపట్టిందని,పేద విద్యార్థులు సద్వినియోగించుకోవాలన్నారు.పేద విద్యార్థుల కోసం శ్రీనివాస సేవా సమితి సైతం అందుబాటులో ఉంటుందని,వారికి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ వంతుగా ఆదుకోవడానికి సిద్ధంగా ఉంటామని ఆయన స్పష్టం చేశారు.

# 32 సంవత్సరాలుగా అయ్యప్ప దీక్షలు




**రెండు నెలలుగా ప్రతిరోజు స్వాములకు అన్నదాన బిక్ష..**
**ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ..**
**అయ్యప్ప స్వామి మహాపడి పూజలో పాల్గొన్న మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**

**రామయంపేట,డిసెంబర్14(సూర్య రేఖ)** అయ్యప్ప స్వామి కృప కటాక్షాలతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ అన్నారు.11 సంవత్సరాల క్రితం దేవాలయం నిర్మించడం జరిగిందని, ప్రతి సంవత్సరం కూడా అయ్యప్ప మాలదారులు సుమారు 80 మంది వరకు మాల ధరించి నిత్య పూజలు చేయడం జరుగుతుందని అన్నారు.రామాయంపేట మండల కేంద్రంలోని అయ్యప్ప దేవాలయంలో రామ్ రెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజ ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు.అయ్యప్ప భజన సంకీర్తనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.దేవాలయ ప్రాంగణమంతా అయ్యప్ప నామస్మరణతో మారు మ్రోగిపోయింది.అయ్యప్ప మహా పడిపూజ కు మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ పూజారి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అయ్యప్ప కృపా కటాక్షాలతో మెదక్ నియోజకవర్గం ప్రజలతో పాటు తెలంగాణ ప్రజలంతా కూడా సంతోషంగా ఉండాలని ఆయన స్వామివారిని కోరుకునట్లు తెలిపారు.అయ్యప్ప దేవాలయంలో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ ను మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ తో పాటు ఆలయ పూజారులు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు.అనంతరం ఆయనకు తీర్థ ప్రసాదం అందజేశారు.అనంతరం మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ గురు స్వామి,నగేష్ గురు స్వామిలు మాట్లాడుతూ..గత 30 సంవత్సరాల నుండి మాల ధరించడం జరుగుతుందని,11 సంవత్సరాల క్రితం అయ్యప్ప దేవాలయం నిర్మించడం జరిగిందని,నాటి నుంచి నేటి వరకు ప్రతి సంవత్సరం మాలాదారులు సైతం పెరగడం జరుగుతుందని అన్నారు.సుమారు 70 నుండి 80 మంది వరకు అయ్యప్ప మాల ధరించి దేవాలయంలో ప్రతిరోజు పూజలు నిర్వహించడం జరుగుతుందని వారన్నారు.అయ్యప్ప స్వామి కృపా కటాక్షాలతో ఈ ప్రాంత ప్రజలతో పాటు పరిసర ప్రాంత ప్రజలంతా కూడా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని వారు స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్,మర్కు నగేష్ గురుస్వామి,బాలు గురుస్వామి,నాగరాజు గురుస్వామి,అన్నదాన ప్రభువు మహేశ్వర్ రెడ్డి గురుస్వామి,దోమకొండ చిన్న శ్రీనివాస్ గురు స్వామి,పిసిసి అధికార ప్రతినిధి పల్లె రామచంద్రం గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సుప్రభాత్ రావు, మామిడి సిద్ధ రాములు,అల్లాడి వెంకటి,జహీర్ ఖాన్,దాకి స్వామి,వెంకు గారి శ్రీధర్ రెడ్డి,ఎన్ని శెట్టి అశోక్ గుప్తా, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ గురుకుల పాఠశాలల విద్యార్థులందరికీ పౌష్టికాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం





**కామన్ డైట్ మెనును ప్రారంభోత్సవంలో**
**డీఎంహెచ్ఓ వెంకటేశ్వర రావు**

**తుర్కయంజాల్,డిసెంబర్14(సూర్య రేఖ)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని గురుకుల పాఠశాలలో డైట్ చార్జీలను పెంచ డంతో విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని డి ఎం హెచ్ ఓ వెంకటేశ్వర్ రావు అన్నారు.తుర్కయంజాల్ మున్సిపా లిటి పరిధిలో కమ్మగూడలోని బాలికల మైనార్టీ గురుకుల పాఠశాలలో శనివారం కామన్ డైట్ మెనూను డిఎంహెచ్ఓ వెంకటేశ్వర్ రావు ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గురుకుల పాఠశాల విద్యార్థులందరికి పౌష్టికాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యంగా కామన్ డైట్ మోనును కార్యక్రమం ప్రారంభించమని తెలిపారు.అనంతరం విద్యార్థులు సాంస్కృతి క ప్రదర్శనలు నిర్వహించారు.కౌన్సిలర్ ఫ్లోర్ రీడర్ కోసికే ఐలయ్య ఉన్నతాధికారులతో కలిసి తరగతి గదులను, మరుగుదొడ్లను వంటగదిని పరిశీలించారు.స్కూల్ విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి కోసికే ఐలయ్య,డీఎంహెచ్ఓ వెంకటేశ్వర రావు భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ సుధా మాధవి, ఇబ్రహీంపట్నం ఎంపీడీవో వెంకటమ్మ, అబ్దుల్లాపూర్మెట్ మండల ఎమ్మార్వో సుదర్శన్ రెడ్డి,డాక్టర్ శృతి,పాఠశాల ప్రిన్సిపాల్ వజ్రేశ్వరి, వేముల శంకర్,వెంకటేష్ యాదవ్, హనుమంత్ గౌడ్,హనుమ నాయక్,మున్సిపాలిటీ అధికారులు శ్రీనివాస్,ప్రశాంత్ గౌడ్, హెల్త్ డిపార్ట్మెంట్ సూపర్వైజర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## వివిధ అభివృద్ధి పనుల కోసం మంత్రికి వినతి పత్రం అందజేసిన శివంపేట్ మండల కాంగ్రెస్ నాయకులు




**శివంపేట్,డిసెంబర్14(సూర్య రేఖ)**తెలంగాణ రాష్ట్ర అడవి పర్యావరణ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ నర్సాపూర్ నియోజవర్గంలో పర్యటించి వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు.శివంపేట్ మండల నాయకులు శివంపేట్ మండల కేంద్రంలోని వివిధ అభివృద్ధి పనుల కోసం వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి,మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి,శివంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్,పిఎసిఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి,కాముని నాగేష్, కార్యకర్తలు ఉన్నారు.

## కొల్చారం మండలానికి 108 అంబులెన్స్ మంజూరు చేయాలని

**మంత్రి కొండా సురేఖను కలిసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు**



**కొల్చారం,డిసెంబర్14(సూర్య రేఖ)** మెదక్ జిల్లా నర్సాపూర్ ఫారెస్ట్ అర్బన్ పార్క్‌ను సందర్శన నిమిత్తం జిల్లాకు వచ్చిన జిల్లా ఇన్చార్జి మంత్రి,దేవదాయ శాఖ,అటవీ శాఖ మంత్రి కొండా సురేఖను నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి,మెదక్ జిల్లా అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు, మెదక్ జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ చిలుముల సుహసనీ రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు.మంత్రిని కలిసి కొల్చారం మండలానికి 108 అంబులెన్స్ ను మంజూరు ఇప్పించాలని కోరారు.ఈ మేరకు వారు సానుకూలంగా స్పందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్,మండలం ట్రెజరర్ చందాపురం మధుసూదన్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యేల్లు గారి శ్రీనివాస్ రెడ్డి,చిన్న ఘనపూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గజబోయిన అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వార్షికోత్సవానికి విచ్చేయాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం



**రామయంపేట,డిసెంబర్14(సూర్య రేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో అభయాంజనేయ స్వామి ప్రథమ వార్షికోత్సవానికి హాజరు కావాలని అభయాంజనేయ స్వామి గురు స్వామి లాలా గౌడ్ ను కోరారు.ఈ మేరకు శనివారం లాలాగౌడ్ ఆధ్వర్యంలో స్వాములు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావును కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ వార్షికోత్సవ కార్యక్రమాలు ఈనెల 16 నుండి 18 వరకు కొనసాగు తాయని వారు తెలిపారు.ఈ వార్షికోత్సవ కార్యక్రమాలకు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## పేద విద్యార్థుల కోసం కాస్మెటిక్ చార్జీలు పెంచడం అభినందనీయం

**ప్రిన్సిపల్ సెక్రటరీ అరవింద్ కుమార్**



**రాజేంద్రనగర్,డిసెంబర్14** తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు కాస్మెటిక్ చార్జీలు పెంచడం అభినందనీయమని ప్రిన్సిపల్ సెక్రటరీ అరవింద్ కుమార్ అన్నారు.శనివారం కాస్మెటిక్ చార్జీలను పెంచిన నేపథ్యంలో నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల హాస్టల్లో నిర్వహించిన కార్యక్రమంలో అరవింద్ కుమార్ మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్,వైస్ చైర్మెన్ విజయబాబులు అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక విద్యార్థుల కోసం కాస్మెటిక్ చార్జీలను పెంచారని గుర్తు చేశారు.ఈ మేరకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమానికి విద్యార్థులు సంతోషం వ్యక్తంచేస్తున్నారన్నారు.పేద విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని సూచించారు.అనంతరం బాలికలు బాక్సింగ్ చేశారు.స్టోర్ రూమ్ కిచెన్,వాష్ రూమ్‌లను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పత్తి ప్రవీణ్,మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి,పిడి మెప్మా మల్లేశ్వరి,స్కూల్ ప్రిన్సిపల్ సుజాత,నార్సింగ్ మున్సిపాలిటీ నరేష్,ఏఈ శ్రీనివాస్,శానిటరీ ఇన్స్పెక్టర్ లచ్చిరాం,స్కూలు యాజమాన్యం పేరెంట్స్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## కేసుల సత్వర పరిష్కారం కోసం లోక్ అదాలత్ లను ఉపయోగకరం..

**న్యాయమూర్తి నీలిమ**
**లోక్ అదాలత్ లో 2,285 కేసుల పరిష్కారం**




**రాజేంద్రనగర్,డిసెంబర్14** రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని రాజేంద్ర నగర్ మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,11వ అదనపు న్యాయమూర్తి నీలిమ అన్నారు.రాజేంద్రనగర్ లో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని న్యాయమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఇందులో భాగంగా మొత్తం 2285 కేసులను పరిష్కరించారు. ఇందులో రాజీపడిన కేసులు 155,అడ్మిషన్ కేసులు 341,డ్రంకన్ డ్రైవ్ కేసులు 840,ఇ-పెట్టి కేసులు 549,విద్యుత్ చౌర్యం కేసులు 169,సైబర్ క్రైమ్ 231 కేసులను పరిష్క రించారు.ఈ కార్యక్రమంలో 12వ అదనపు న్యాయమూర్తి రాజ్ కిరణ్,13వ అదనపు న్యాయమూర్తి అంకిత్ సర్వ,స్పెషల్ కోర్టు న్యాయమూర్తి రవికుమార్,ఏపీపీలు ప్రవీణ్ నాయక్,సంగీత,బార్ అసోసియేషన్ అధ్యక్షులు శీలం వెంకట్ రెడ్డి,కార్యదర్శి శ్రీధర్ రెడ్డి,లోక్అదాలత్ సభ్యులు సుదర్శన్,సుధాకర్ రెడ్డి,సుజాత, వరప్రసాద్, శ్రీనివాసులు, కోర్టు సిబ్బంది రవీందర్,వెంకటరంగారెడ్డి,భాస్కర్,నరేష్ గౌడ్, సంబంధిత ఠాణాల ఇన్‌స్పెక్టర్ లు, సిబ్బంది,బార్ అసోసియేషన్ సభ్యులు,ఇతరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నూతన మెనో ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలి

**- తహసీల్దార్ గాఫర్ మియా**




**కొల్చారం,డిసెంబర్14(సూర్య రేఖ)** విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని కొల్చారం తహసీల్దార్ మహమ్మద్ గాఫర్ మియా అన్నారు. శనివారం నాడు కొల్చారం మండలంలోని రంగంపేట ఎస్సీ బాలుర వసతి గృహంలో నూతన మెనూను తహశీల్దార్ గాఫర్ మియా ప్రారంభించారు.అనంతరం వసతి గృహం విద్యార్థుల కలిసి సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పౌష్టికాహారం అందించేలా కామన్ డైట్ కార్యక్రమం ప్రారంభించిన రాష్ట్ర అటవీ,పర్యావరణ దేవాదాయ శాఖ కొండా సురేఖ

**కొల్చారం,డిసెంబర్14(సూర్య రేఖ)**ది మెదక్ జిల్లాలో 80 ప్రభుత్వ విద్యాసంస్థల్లో 21,680 మంది అన్ని ప్రభుత్వ, సంక్షేమ,రెసిడెన్షియల్ పాఠశాలలో చదివే విద్యార్థులకు పౌష్టికాహారం అందించే దిశగా ప్రభుత్వం పటిష్ట ప్రణాళిక ద్వారా ముందుకు పోతుందని రాష్ట్ర అటవీ,పర్యావరణ దేవాదాయ శాఖ కొండా సురేఖ అన్నారు.శనివారం నర్సాపూర్ నియోజకవర్గంలో మంత్రి పర్యటించారు. ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ..డైట్, కాస్మోటిక్స్ చార్జీల పెంపు ప్రారంభోత్సవం విద్యార్థుల నాణ్యమైన పౌష్టికాహారానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. విద్యార్థులకు ప్రభుత్వపరంగా ఉచితంగా యూనిఫామ్ లు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్కులు అందించామన్నారు.విద్యార్థిని విద్యార్థులు,చక్కగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలలో నిలవాలని కోరారు.ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని,ఉన్నత లక్ష్యాల దిశగా ముందుకు సాగాలన్నారు.అన్ని సంక్షేమ వసతి గృహాలు,రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థిని,విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు వీలుగా ప్రభుత్వం కామన్ డైట్ ప్లాన్ ను ప్రారంభించిందని తెలిపారు.వసతి గృహాలు,పాఠశాలల విద్యార్థుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం 40 శాతం డైట్ చార్జీలను,200 శాతం కాస్మోటిక్ చార్జీలను పెంచడం జరిగిందన్నారు.తద్వారా పిల్లలకు పోషకాలతో కూడిన బలవర్ధక ఆహారం అందాలని,వారు మరింత మెరుగైన విద్యను అభ్యసించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని అన్నారు.ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటున్నామనే భావనను దరి చేరనివ్వకుండా ఏకాగ్రతతో చదువుకుని జీవితంలో స్థిరపడడం ద్వారా కన్నవారి కలలు నిజం చేయాలని, గురువులకు మంచి పేరు తేవాలని హితవు పలికారు.డైట్ చార్జీల గురించి వివరిస్తూ మూడో తరగతి నుండి ఏడవ తరగతి చదువుకునే విద్యార్థులకు 950 ఉన్న డైట్ చార్జీలను 1330కి పెంచడం జరిగిందన్నారు.8వ తరగతి నుండి పదవ తరగతి చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు 1160 ఉన్న డైట్ చార్జీలను 1540కి పెంపు చేయడం జరిగింది అన్నారు. ఇంటర్మీడియట్ నుండి పీజీ వరకు చదువుకునే విద్యార్థులకు రూ.1500 రూపాయలు ఉన్న డైట్ చార్జీ ఇప్పుడు 2,100 పెంచడం జరిగిందన్నారు, కాస్మోటిక్ ఛార్జీల గురించి వివరిస్తూ 8వ తరగతి నుండి పదవ తరగతి చదువుకునే 11 సంవత్సరాల బాలికలకు 55 నుండి 175 రూపాయలు పెంపుదల చేసినట్లు వివరించారు. మూడో తరగతి నుండి ఏడవ తరగతి చదువుకునే బాలురకు హెయిర్ కటింగ్ చార్జీలు 62 రూపాయల నుండి150 రూపాయలకు పెంచడం జరిగిందన్నారు.ఎనిమిదో తరగతి నుండి పదవ తరగతి చదువుకునే 11 సంవత్సరాలు దాటిన బాలురకు హెయిర్ కటింగ్ చార్జీలు 62 రూపాయల నుండి 200 రూపాయలు పెంచడం జరిగిందన్నారు.కాస్మోటిక్ డైట్ చార్జీల పెంపుతో విద్యార్థుల్లో నూతన ఉత్సాహం,కనపడిందని వివరించారు విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం డైట్ చార్జీలను పెంచిందని అన్నారు.జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు,రెసిడెన్షియల్ పాఠశాలలను ఇకనుండి అధికారులు



క్రమం తప్పకుండా తనిఖీ చేస్తారని,కొత్త డైట్ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారా? పరిశుభ్రతను పాటిస్తూ నాణ్యమైన ఆహార పదార్థాలు వినియోగిస్తున్నారా లేదా అన్నది పరిశీలిస్తారని అన్నారు.

# పశువైద్య విశ్వవిద్యాలయంలో 33 వ నేషనల్ కాంగ్రెస్,నేషనల్ సింపోజియం








**రాజేంద్రనగర్,డిసెంబర్14** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని పీవీ నార్సింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయంలో 33వ నేషనల్ కాంగ్రెస్,నేషనల్ సింపోజియం ఆఫ్ వెటర్నరీ పారాసిటాలజీని నిర్వహించడం జరుగుతుందని పీవీ నర్సింహ్మారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాయం రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.శరత్ చంద్ర తెలిపారు.శనివారం రాజేంద్రనగర్ లోని పశువైద్య విశ్వవిద్యాలయం సెమినార్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో 33వ నేషనల్ కాంగ్రెస్ ఆఫ్ వెటర్నరీ పారసైటాలజీ అండ్ నేషనల్ సింపోజియం చైర్మన్, కార్యనిర్వాహక కార్యదర్శి, పశువైద్య విశ్వవిద్యాల యం డీన్ ఆఫ్ ప్యాకల్టీస్ డాక్టర్ ఎం.ఉదయ్ మార్,పశు వైద్య కళాశాల విస్తరణ విభాగం హెడ్ డాక్టర్ సీహెచ్ సత్యనారాయణలతో కలసి వివరాలు వెల్లడించారు, ఈ నెల 17 నుంచి 19 తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని వారు వివరించారు.ఈ ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాన్ని రాజేంద్రనగర్ లోని పశు వైద్య కళాశాలలో పరన్నజీవశాస్త్రం విభాగం నిర్వహిస్తోందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కాంగ్రెస్,సింపోజియం ప్రధాన లక్ష్యం జంతు,మానవ ఆరోగ్యం కోసం పరాన్న జీవుల నియంత్రణ వ్యూహాలలో చేసిన కొత్త మార్పులు, ఆవిష్కరణలపై చర్చించడమేనని వెల్లడించారు. వెటర్నరీ పరిశోధనలో నూతనంగా అభివృద్ధి చెందుతున్న విధానాల గురించి ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు, పరిశోధనా విద్యార్థులు,పీజీ విద్యార్థులు,ఈ రంగంలోని నిపుణుల కోసం ఒక వేదికగా ఉంటుందని వివరించారు. ఈ సింపోజియం పరిశోధకులు,వెటర్నరీ డాక్టర్లు, వ్యవసాయ నిపుణుల మధ్య సహకారాన్ని ప్రోత్సహిస్తూ, పారాసైటిక్ వ్యాధుల నియంత్రణలో తాజా ఆవిష్కరణలను ప్రోత్సహిం చేందుకు ప్రయత్నిస్తుందన్నారు. ఇతర జీవులపై ఆధార పడి జీవించే వాటిని పరాన్న జీవులు అని అంటారని గుర్తు చేశారు.వీటిలో అంతర పరాన్న జీవులు, భాహ్య పరాన్న జీవులు ఉంటాయని అవి లెక్కకు మించి ఉండటం వల్ల పశు సంతతిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయన్నారు.ఈ కార్యక్రమం రైతులకు, ప్రత్యేకంగా పశు ఆరోగ్యాన్ని, ఉత్పత్తిని మెరుగుపరచడంలో పరాన్నజీవుల వ్యాధుల ఆర్థిక ప్రభావాన్ని తగ్గించడంలో ఉపయోగకరమైన ఫలితాలు ఇవ్వనుందన్నారు.ఈ కార్యక్రమంలో పశువులలోని పరాన్న జీవులకు సంబంధించిన కొత్త చికిత్స,నివారణ విధానాలు, ముఖ్యమైన ఉపన్యాసాలు సాంకేతిక సెషన్లు,సమకాలీన అంశాలపై చర్చలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వాటిలో సమగ్ర పరాన్నజీవుల యాజమాన్యం (ఇంటిగ్రేటెడ్ పారాసైట్ మేనేజ్‌మెంట్), పరాన్నజీవుల వల్ల వచ్చే వ్యాధుల నియంత్రణకు సంబంధించి స్థిరమైన నిర్దిష్టమైన ఆచరణ యోగ్యమైన నూతన చికిత్స,నివారణ విధానాలను అభివృద్ధి చేయడం వంటి అంశాలపై శాస్త్రీయ చర్చలు ఉంటాయన్నారు. ల్యాండ్ టూ ల్యాబ్ సెషన్ లో పరాన్నజీవుల వల్ల రైతులు ఎదుర్కుంటున్న సమస్యలను నేరుగా రైతుల నుంచి తెలుసుకొని భవిషత్ లో ఎలాంటి పరిశోదనలు చేయాలో ఈ సింపోసియం దిశానిర్ధేశం చేస్తుందన్నారు.పశు సంతతిలో వస్తున్న పరాన్న జీవుల వల్ల నష్టాలను తగ్గించడానికి ఈ సదస్సు ఎంతగానో దోహదపడుతుందన్నారు.ఈ సదస్సు ప్రారంభోత్సవంలో తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి సభ్యసాచి ఘోష్ ,నేషనల్ ఫిషరీస్ డెవలప్మెంట్ బోర్డ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ డాక్టర్ బిజయ్ కుమార్ బెహర, తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ బి.గోపి, తమిళనాడు వెటర్నరీ కళాశాలకు చెందిన డిపార్ట్మెంట్ ఆఫ్ పారా సైటాలజీ హెడ్,సదస్సు అధ్యక్షులు డాక్టర్ ఎ.సంఘారన్,రాజేంద్రనగర్ పశువైద్య కళాశాల అసోసియేట్ న్ డాక్టర్ డి. మాధురి,జమ్ముకు చెందిన డాక్టర్ అనీష్ యాదవ్, దేశంలోని వివిధ విద్యాలయాల నుంచి విశ్వవిద్యాలయాల నుంచి శాస్త్రవేత్తలు పాల్గొంటారన్నారు.

# కురుమలు నమ్మకానికి మారుపేరు

**తెలంగాణ పునర్‌నిర్మాణంలో కురుమలు భాగస్వాములు కావాలి : సీఎం రేవంత్**

**గండిపేట్,డిసెంబర్ 14** దొడ్డి కొమురయ్య రైతాంగ పోరాటాన్ని ముందుండి నడిపించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు.కోకాపేట్‌లో నూతనంగా నిర్మించిన దొడ్డి కొమురయ్య కురుమ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ”కురుమలు తెలంగాణ పునర్‌నిర్మాణంలో భాగస్వాములు కావాలనేది ప్రభుత్వ కోరిక.ఊళ్లో భూమి అమ్ముకోవాలంటే ముందు కురుమలకు అమ్ముకోవాలని చెబుతా.. వారికి భూమి అమ్మితే డబ్బు నడుముకు కట్టుకుని తెచ్చిస్తారు.ఈ కురుమ భవనం విద్యకు వేదిక కావాలి..దేశానికే ఆదర్శంగా కులగణన చేపడుతున్నాం. దాదాపు 98శాతం కులగణన సర్వే పూర్తయిందని తెలిపారు.మిగిలిన 2 శాతం సర్వే పూర్తి చేస్తే తెలంగాణ సమాజానికి సంబంధించిన మెగా హెల్త్ చెకప్ పూర్తవుతుందని చెప్పారు.ఈ గణాంకాల ఆధారంగా కురుమలకు ప్రయోజనం దక్కబోతుందన్నారు. కురుమలకు, యాదవులకు రెండేసి చొప్పున ఎంపీ సీట్లు ఇచ్చాం.వారిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మీపైనే ఉంది.గెలవకపోతే టికెట్లు ఎందుకు ఇచ్చారని ప్రశ్నలు వస్తాయి.కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న గ్యారంటీలు పేదలకే అందుతున్నాయి.




తెలంగాణ తల్లి మన అమ్మకు, అక్కకు ప్రతిరూపం” అని సీఎం అన్నారు.కురుమలు అడిగిన డిమాండ్లను నెరవేస్తామన్నారు.భవిష్యత్‌లో రాజకీయ, ఆర్థిక, సంక్షేమ పథకాల్లో మీ కోటా మీకు ఇస్తామని హామీ ఇచ్చారు. దొడ్డి కొమురయ్య పేరు ఈ సమాజంలో శాశ్వతంగా గుర్తిండిపోయేలా ఓ కార్యక్రమానికి ఆయన పేరు పెడతామని చెప్పుకొచ్చారు.ఈ కార్యక్రమంలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ,వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు టి.ప్రకాశ్‌గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## డైట్ మెనూ ప్రారంభోత్సవ కార్యక్రమం




**రామాయంపేట, డిసెంబర్ 14 (సూర్య రేఖ) :**మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు నూతనంగా డైట్ మెను ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక రామాయంపేట సీఐ వెంకట రాజాగౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా సీఐ వెంకట రాజాగౌడ్ మాట్లాడుతూ. విద్యార్థులకు పాఠశాలలో మంచి పోషకాహారం అందించడంతో పాటు విద్యను కూడా అందించడం జరుగుతుందన్నారు.విద్యార్థులు భవిష్యత్తులో మంచి ఎదిగి ఉన్నత చదువులు చదివి గొప్ప ప్రభుత్వ ఉద్యోగులుగా ఎదగాలన్నారు.ఆడపిల్లలు భయంతో కాకుండా పట్టుదలతో చదివి తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రతిష్ట తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంధ్యరాణి,పేరెంట్స్ కమిటీ చైర్మన్ గావు సురేందర్, వైస్ చైర్మన్ లత గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ పద్మ పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అబద్ధపు హామీలతో విసిగిపోయిన ప్రజలు..

**రాష్ట్రంలో అస్తవ్యస్తంగా కాంగ్రెస్ పాలన..**
**కాంగ్రెస్ పాలనలో కేసీఆర్‌ను గుర్తు చేసుకుంటున్న ప్రజలు..**
**బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు పి.కార్తీక్ రెడ్డి**





**గండిపేట్,డిసెంబర్14** భారత రాష్ట్ర సమితి పార్టీ పట్ల ప్రజల్లో నేటికీ నమ్మకం సన్నగిల్లలేదని,ప్రజల సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర యువ నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు.మణికొండ మున్సిపల్ పరిధిలోని భారత రాష్ట్ర సమితి పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయడానికి బొడ్డు శ్రీధర్ ఆయన మిత్ర బృందంను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కార్తీక్‌రెడ్డి పార్టీలో చేరిన వారికి ఖండువా కప్పి ఆహ్వానించారు.అనంతరం కార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ పాలనలో ప్రజలు విసిగిపోయారని అన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి పాలనను చూసిన ప్రజలు బీఆర్ఎస్ హయాంలోనే బాగుండేదని గుర్తు చేసుకుంటున్నారన్నారు.కాంగ్రెస్ పాలనలో అన్నివర్గాల ప్రజలు తీవ్రంగా నష్టపోయారని గుర్తు చేశారు.ప్రజల నుంచి వ్యతిరేకత ప్రారంభమైందని,త్వరలోనే అది ఉప్పెనై కాంగ్రెస్ పార్టీని,ప్రభుత్వాన్ని దహిస్తుందని జోష్యం చెప్పారు.పార్టీలో చేరిన నాయకులందరూ సమన్వయంతో పనిచేసి బీఆర్ఎస్ బలోపేతానికి శ్రమించాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వ అబద్ధపు హామీలతో ప్రజలు విసిగిపోయారని పి. కార్తీక్ రెడ్డి మండిపడ్డారు.తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిగా నిర్వహిస్తున్న పాలనను ప్రజల ముందు ఎండగట్టేందుకు బీఆర్ఎస్ ఉద్యమి స్తోందన్నారు.రానున్న కాలంలో రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనని అని స్పష్టం చేశారు.ప్రజల కోసమే బీఆర్ఎస్ పని చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ పాలన మళ్లీ రావాలని ప్రజలు కోరుకుంటున్నారు..

**కాంగ్రెస్ అబద్ధపు హామీలతో విసిగిపోయిన ప్రజలు..**
**రాష్ట్రంలో అస్తవ్యస్తంగా కాంగ్రెస్ పాలన..**
**కాంగ్రెస్ పాలనలో కేసీఆర్‌ను గుర్తు చేసుకుంటున్న ప్రజలు..**
**బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు పి.కార్తీక్ రెడ్డి**



**గండిపేట్,డిసెంబర్14** భారత రాష్ట్ర సమితి పార్టీ పట్ల ప్రజల్లో నేటికీ నమ్మకం సన్నగిల్లలేదని,ప్రజల సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరిం చిందని భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర యువ నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు.మణికొండ మున్సిపల్ పరిధిలోని భారత రాష్ట్ర సమితి పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయడానికి బొడ్డు శ్రీధర్ ఆయన మిత్రబృందంను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కార్తీక్‌రెడ్డి పార్టీలో చేరిన వారికి ఖండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం కార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో ప్రజలు విసిగిపోయారని అన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి పాలనను చూసిన ప్రజలు బీఆర్ఎస్ హయాంలోనే బాగుండేదని గుర్తు చేసుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ పాలనలో అన్నివర్గాల ప్రజలు తీవ్రంగా నష్టపోయారని గుర్తు చేశారు.ప్రజల నుంచి వ్యతిరేకత ప్రారంభమైందని, త్వరలోనే అది ఉప్పెనై కాంగ్రెస్ పార్టీని,ప్రభుత్వాన్ని దహిస్తుందని జోష్యం చెప్పారు. పార్టీలో చేరిన నాయకులందరూ సమన్వయంతో పనిచేసి బీఆర్ఎస్ బలోపేతానికి శ్రమించాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వ అబద్ధపు హామీలతో ప్రజలు విసిగిపోయారని పి. కార్తీక్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిగా నిర్వహిస్తున్న పాలనను ప్రజల ముందు ఎండగట్టేందుకు బీఆర్ఎస్ ఉద్యమి స్తోందన్నారు.రానున్న కాలంలో రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనని అని స్పష్టం చేశారు.ప్రజల కోసమే బీఆర్ఎస్ పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ చట్టం తెచ్చి అమలు చేయాలి

**జాతీయ సోషలిస్ట్ కూటమి డిమాండ్**

**హైదరాబాద్ :** ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ చట్టం ప్రవేశ పెట్టి ఆమోదం తెలుపాలని జాతీయ సోషలిస్ట్ కూటమి డిమాండ్ చేసింది. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ జాతీయ కై దేశ వ్యాప్త ఉద్యమంలో భాగంగా శనిఉవారం అబిట్స్ లోని సుర్యలోక్ కాంప్లెక్స్ లో మేధావుల తో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సోషలిస్ట్ కూటమి జాతీయ చైర్మన్ యల్. జై బాబు మాట్లాడుతూ 1991గ్లోబలైజేషన్ అర్థక సంస్కర్ణ లు అమలు మూలంగా ప్రభుత్వ రంగం తగ్గిపోయి 90శాతం ప్రై వేట్ రంగం పెరిగిందన్నారు. ప్రై వెట్లో రిజర్వేషన్ లేకపోవటం మూలంగా రిజర్వేషన్ వర్గాలకు తీరని అన్యాయం జరుగుతుంది. 10శాతం కూడా లేని ప్రభుత్వ రంగంలో రిజర్వేషన్ సరిగ్గా అమలు జరగనందున ఇక్కడ అన్యాయమే జరిగిందన్నారు. ఉన్నది కూడా ప్రయివేట్ పరం గా మారే పరిస్థి ఉన్నందున త్వరగా ప్రై వేట్ లో రిజర్వేషన్ చట్టం అమలులోకి తేవాలని డిమాండ్ చేసారు. 1981సెన్సెస్ ప్రకారంఇప్పటికి రిజర్వేషన్ అమలు మూలంగా బఇ బబి లు 2లక్షల ఉద్యోగాలు కోల్పోయార ని 2024జనాభా ప్రకారం అమలు రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. ప్రభుత్వ రంగాల్లో కేంద్రం లక్షలు కోట్లు పెట్టుబడులు విత్ డ్రా చేయడం మూలంగా40% బఇ బబి ఓబీసీలు కోల్పోయరని ఆవేదన వ్యక్తం చేసారు. ఇక భారీ ఉద్యోగాలు ప్రభుత్వరంగంలో లేనట్లేనని ప్రై వేట్ లో మాత్రమే ఈ అవకాశం ఉన్నందున నూతన చట్టంతెచ్చి న్యాయం అందించాలన్నారు.ఓసి లు 61.6%ఉద్యోగాల్లో సంపదలో 51.6%సమానత్వాన్ని దాటి ఉన్నారని ఎస్సిఎస్టి లు కలిపి 5% ఓబిసి లు 4%మాత్రమే ఉన్నారని ఎప్పటికి సామజిక ఆర్థిక అసమానతలు తొలగిస్తారని ప్రశ్నించారు. రిజర్వేషన్లు -సమానత్వాన్ని ఎప్పటికీ కాపాడుతారో కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలు చర్చ జరపాలన్నారు. ప్రశ్నిస్తే కక్ష గట్టి సోషల్ -పొలిటికల్ యాక్టివిటీస్ని క్రిమినల్ యాక్టివిటీస్ గా మార్చి సామజిక వేత్తలను అక్రమంగా జైల్లో పెడుతున్నారు ఇది అన్యాయం అన్నారు. నిమ్న జాతులను వివక్షతతో చూడడం రాజ్యాంగ విరుద్ధం. రాజ్యాంగం హక్కులు కాపాడుకునే స్వేచ్ఛ ఉందన్నారు.దేశం చైనాను మించి వృద్ధి రావాలంటే సూక్ష్మ -చిన్న -మధ్య -భారీ పరిశ్రమలు ఏర్పాటు కు సదుపాయలు అందుబాటులోకి రావాలని. కులవృత్తులు బలోపేతం అవ్వాలని బ్యాంకులు పెట్టు బడులు గ్రామస్తాయి కి బలంగా సేవలు విస్తరించాలన్నారు. ప్రభుత్వ రంగసంస్థల్లో ల్లో . బ్యాంక్ ల్లో ఆర్థిక రంగాల్లో. చట్ట సభల్లో కార్పొరేట్ శక్తులు శాశిస్తున్నారని. రాజ్యాంగ అమలుకు అడ్డు పడుతున్నారన్నారు. 94శాతం అనార్గ్ నైస్డ్ ప్రజల సంక్షేమం ఆర్థిక రంగంతో ముడిపడి ఆర్డక రంగంలో ప్రజలంతా లబ్ది పొందు తున్నందున ప్రై వేట్ రంగం ఎంత పెరిగితే దేశం అంత అభివృద్ధి చెందుతుంది అందుకే చట్టభద్దత ఉన్న అన్ని ప్రై వేట్ సంస్థల్లో రిజర్వేషన్ అడిగే హక్కు ఉన్నందున కేంద్ర ప్రభుత్వం ప్రై వేట్ రంగాన్ని బ్యాలన్స్ చేసి చట్టం అందించాలని దీనిపై అన్నిరాజకీయ పార్టీలతో పార్లమెంట్లో చర్చ పెట్టాలని. ప్రభుత్వ -ప్రై వేట్ ఉద్యోగులకు నూతన పెన్షన్ఒకే విధానం తో చట్టం కల్పించాలని డిమాండ్ చేసారు. ఈ సందర్బంగా భుక్య ప్రసాద్,నాయకత్వం లో తెలంగాణా రాష్ట్ర కమిటి ఏర్పడింది. ఈ సమావేశం లో జై స్వరాజ్ పార్టీ రాష్ట్ర అద్యక్షులు శ్రినివా గౌడ్,శ్రినివాస్ నాయుడు,పి. చర్చల్,కొమ్ము అధిరప్ప, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అద్యక్షులు అప్పల్ రాజు,సిహెచ్ బాల క్రిష్ణ, పి,వెంకట్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పౌష్టికాహారం అందించేలా

# కామన్ డైట్ కార్యక్రమం అమలు

జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్

విద్యార్థులకు,తల్లిదండ్రులకు నమ్మకం కలిగించేలా చర్యలు

40% డైట్, 200% కాస్మెటిక్ చార్జీలను ప్రజా ప్రభుత్వం పెంచింది

జగిత్యాల, పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో విద్యార్థినులతో జిల్లా కలెక్టర్ భోజనం



**జగిత్యాల, డిసెంబర్ 14:** రెసిడెన్షియల్ పాఠశాలలో చదివే విద్యార్థులకు పౌష్టికాహారం అందించే దిశగా ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని లాంచ్ చేసిందని అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్ జగిత్యాల జిల్లాలోని మల్యాల మండలంలోని తాటిపెల్లి ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్ మరియు జగిత్యాల భవాని నగర్ లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల (బాలికల) పాటు పెద్దాపూర్ గురుకుల పాఠశాల కలెక్టర్ గారు పాల్గొన్నారు.

అనంతరం పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి విద్యా బోధన, వసతి సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా తయారు చేసిన కొత్త డైట్ మెన్యూ ను జిల్లా కలెక్టర్ బి , సత్య ప్రసాద్ ప్రారంభించారు. ప్రజా ప్రభుత్వంలో పిల్లలకు కల్పించే సౌకర్యాలు తల్లిదండ్రులకు తెలియాలనే ఉద్దేశంతో ఈ రోజు వారిని ఆహ్వానిస్తున్నామని అన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం నేటి నుండి నూతన డైట్ మెస్ చార్జీలు పెంచడం జరిగింది. నేటి నుండి అమల్లోకి వచ్చిందని. విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని పిల్లలతోపాటు ఉపాధ్యాయులు కూడా కలిసి భోజనం చేసారని తెలిపారు. అలాగే విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించడం కోసమే ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. కచ్చితంగా మెనూ ప్రకారం భోజనాన్ని అందిస్తూ రిజిస్టర్ నమోదు చేస్తూ పాటించాలని సూచించారు. రోజువారి భోజనం బాగుందా లేదా అని విద్యార్థుల కమిటీ ద్వారా ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. విద్యార్థులందరూ మంచిగా చదువుకొని పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని వారు తెలిపారు. గురుకులాలకు గ్రీన్ ఛానల్ ద్వారా వెంటనే బిల్లులు చెల్లించేలా చర్యలు చేపట్టామని, ఇక పై నాణ్యతతో కూడిన వస్తువులు మాత్రమే సరఫరా చేయాలని, ఎక్కడ నాణ్యత లోపించిన ఉపేక్షించ కుండా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. పాఠశాలలో పరిశుభ్రతకు ఎక్కడ లోటు లేకుండా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఇంట్లో తల్లిదండ్రులు పిల్లలను ఎంత జాగ్రత్తగా చూసుకుంటారో, ఉపాధ్యాయులు అంతే జాగ్రత్తగా చూసుకోవాలని, మన గురుకులాల్లో చదివే పిల్లల పట్ల మనం బాధ్యతతో ఉండాలని తెలిపారు. డైట్ చార్జీలను 3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు 950 నుంచి 1330 రూపాయలకు, 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు 1100 నుంచి 1540 రూపాయలకు, ఇంటర్ నుంచి పీజీ విద్యార్థులకు 1500 నుంచి 2100 రూపాయలకు ప్రజా ప్రభుత్వం పెంచిందని, అదేవిధంగా కాస్మెటిక్ చార్జీలను బాలికలకు 7వ తరగతి వరకు 55 నుంచి 175 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలికలకు 75 నుంచి 275 రూపాయలకు, బాలురు 7వ తరగతి వరకు 62 నుంచి 150 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలురు 62 నుంచి 200 రూపాయలకు పెంచినట్లు కలెక్టర్ తెలిపారు ..వైద్యులతో సంప్రదించి పిల్లల ఆరోగ్యంగా ఎదిగేందుకు అవసరమైన పోషకాలు అందించేలా కామన్ డైట్ కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. విద్యార్థులకు ప్రపంచ స్థాయిలో సౌకర్యాలు కల్పించేందుకు యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాలను ప్రభుత్వం నిర్మిస్తుందని అన్నారు.. ఈ కార్యక్రమంలో, జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అధికారి రాజు కుమార్, మెట్ పెల్లి ఆర్డీవో, శ్రీనివాస్, తహసిల్దార్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక వృద్ధి లేకుండా స్థిరమైన వృద్ధిని సాధించలేము

**రజనీష్ కుమార్, మాస్టర్ కార్డ్ ఇండియా చైర్మన్,**



**హైదరాబాద్ :** తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ శుక్రవారం రాత్రి రెడ్ హిల్స్లోని తన ప్రాంగణం లో నావిగేటింగ్ ది ఫ్యూచర్ ఆఫ్ బిజినెస్ విత్ పర్పస్ అండ్ ఇంపాక్ట్" అనే అంశంపై సెమినార్ను నిర్వహించింది.ముఖ్య అతిథిగా మాస్టర్ కార్డ్ ఇండియా చైర్మన్ రజనీష్ కుమార్ హాజరయ్యారు. 100 మందికి పైగా హాజరైన సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వ్యాపార నాయకులు సమాజాన్ని తీర్చిదిద్దుతారని అన్నారు. ఇఎస్‌జి అంటే పర్యావరణం, సామాజికం మరియు పాలన అనేది ఆర్థికేతర అంశాలను పరిగణనలోకి తీసుకోవడం ద్వారా కంపెనీ యొక్క స్థిరత్వం మరియు నైతిక ప్రభావాన్ని అంచనా వేసే ఫ్రేమ్వర్క్. ఇఎస్‌జి అనేది ఇప్పుడు ఎక్కువగా చర్చింపబడుతున్న అంశం , ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా హాట్ టాపిక్ అన్నారు.ప్రపంచ శక్తిగా ఎదగడానికి భారత్ తీవ్రంగా కృషి చేస్తోంది. ఇతర దేశాల మాదిరిగానే, మనకు కూడా గ్లోబల్ వార్మింగ్ (భూతాపం), క్లైమేట్ చేంజ్ (శీతోష్ణస్థితి మార్పు) లాంటి అనేక సవాళ్లు ఉన్నాయి. ప్రతిష్టాత్మకమైన వృద్ధి కూడా అనేక సవాళ్లను తెస్తుంది అన్నారు.1970లో నోబెల్ గ్రహీత మిల్టన్ ఫ్రైడ్మాన్ రచించిన "ఎ ఫ్రైడ్మ్యాన్ డాక్ట్రిన్--ది సోషల్ రెస్పాన్సిబిలిటీ ఆఫ్ బిజినెస్ ఈజ్ టు ఇన్క్రైజ్ ఇట్స్ ప్రాఫిట్స్" అనే శీర్షికతో న్యూయార్క్ టైమ్స్ కథనం ఒక కంపెనీ యొక్క ఏకైక బాధ్యత దాని వాటాదారులకు లబ్ది చేకూర్చడం మాత్రమేనని వాదించారు. వ్యాపారాల యొక్క ప్రాథమిక బాధ్యత షేర్హోల్డర్కు వారి పెట్టుబడులకు లాభదాయకతను పెంచడం అని ఇప్పటి వరకు గ్రహించబడింది. కానీ కొన్నేళ్లుగా అది మారిపోయింది.1990 సంవత్సరం నుండి, వాటాదారులపై ప్రభావం గురించి అవగాహన పెరిగింది. వాటాదారుల నుండి ఇప్పుడు ఉద్యోగులు, ప్రభుత్వం, సరఫరాదారులు, సంఘాలు, కార్యకర్తలు మరియు ఇతరులతో కూడిన వాటాదారులపై కూడా దృష్టి కేంద్రీకరించబడింది. పెట్టుబడి దార్ల పై దృష్టి సారించడంతో పాటు, వాటాదారుల పైన కూడా వారి ద్రుస్తి మారిందని, భారత్పే ఛైర్మన్, ఓఆఎ మరియు ాఃఎ మాజీ ఛైర్మన్ రజనీష్ కుమార్ తెలిపారు.

# 4జీ , 5జీ సెల్యులార్ టెక్నాలజీల మధ్య, ఒక జీ అత్యంత ముఖ్యమైనది

**ఎవరూ క్యాన్సర్ బారిన పడవద్దు: శ్రీ జిష్ణు దేవ్ వర్మ, గవర్నర్**




**హైదరాబాద్ :** గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ యొక్క 11వ వార్షిక నివేదికను ఇతర ప్రముఖులతో కలిసి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ ఆవిష్కరించారు. శుక్రవారం రాత్రి నగరంలోని జూబ్లీహిల్స్ హోటల్ దస్పల్లాలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాదారు.క్యాన్సర్ బతికి ఉన్నవారి గురించి ప్రస్తావిస్తూ, క్యాన్సర్ కాంకరర్ అనేది ఉపయోగించడానికి అత్యంత సముచితమైన పదం, మరియు ఇది స్ఫూర్తిదాయకంగా కూడా ఉంది. ప్రభుత్వానికి పరిమిత వనరులు ఉన్నాయి మరియు ప్రైవేట్ సంస్థలకు వారి సవాళ్లు ఉన్నాయి. ఉఅఈ వంటి లాభాపేక్షలేని సంస్థలు ప్రజారోగ్యంలోని అంతరాలను పూడ్చివేసి కీలకపాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు.క్యాన్సర్తో ఎవరూ బాధపడవద్దు. మేము 3జీ, 4జీ మరియు ఇప్పుడు 5జీ పరిభాష, సెల్యులార్ టెక్నాలజీలను వింటున్నాము. కానీ అతి ముఖ్యమైన జి 'మంచితనం'. మన మంచితనం ద్వారా కనెక్టివిటీని నిర్ధారిద్దాం, అని ఆయన అన్నారు. జీసీఎఫ్ వారి అడుగుజాడలను ఈశాన్య రాష్ట్రాలకు విస్తరించాలని కూడా ఆయన సూచించారు. సపోర్టింగ్ ఆర్గనైజేషన్స్ను కూడా అవార్డులతో సత్కరించారు. 11వ వార్షిక నివేదికను అందజేస్తూ సీనియర్ కన్సల్టెంట్ రోబోటిక్ సర్జికల్ ఆంకాలజిస్ట్ మరియు గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ చిన్నబాబు సుంకవల్లి మాట్లాడుతూ క్యాన్సర్ మరణశిక్ష కాదని, ఇది జయించదగిన సవాలు అని అన్నారు. సంవత్సరానికి, జీసీఎఫ్ ఉచిత మొబైల్ స్క్రీనింగ్ ద్వారా లక్ష మంది జీవితాలను చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది నాన్-కమ్యూనికేట్ వ్యాధులు. నాణ్యమైన క్యాన్సర్ స్క్రీనింగ్ మరియు చికిత్సను గ్రామీణ వర్గాల ఇంటి వద్దకు తీసుకురావడం, లెక్కలేనన్ని జీవితాలను మార్చడం దీని లక్ష్యం. ఇంకా మాట్లాడుతూ, క్యాన్సర్ భారాన్ని తగ్గించే గొప్ప మిషన్తో ఉఅఈ ప్రారంభించబడిందని ఆయన అన్నారు. గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ అని విస్తృతంగా పిలువబడే గ్లోబల్ రీసెర్చ్ అండ్ క్యాన్సర్ ఎడ్యుకేషన్ క్యాన్సర్ ఫౌండేషన్ మానవాళికి 11 సంవత్సరాల సేవను జరుపుకుంది. సహకారాలు మరియు పరిశోధన మరియు ఆవిష్కరణలు ప్రముఖ రచయిత అరుణ్ తివారీ, శ్రీధర్, పోషకుడు మరియు జీసీఎఫ్ ఫౌండేషన్ యొక్క రెండు వందల మందికి పైగా మద్దతుదారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మోహన్ బాబు పై కఠిన చర్యలు తీసుకోవాలి

**ఉమ్మడి మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ డిమాండ్.**



**మేడిపల్లి :** జల్పల్లి ఫామ్ హౌస్ లో టీవీ9 రిపోర్టర్ రంజిత్ పై జరిగిన దాడి ఘటనలో సినీనటుడు మోహన్ బాబును వెంటనే అరెస్టు చేసి చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఉమ్మడి మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సభ్యులు మేడిపల్లి ఎస్సై శ్యామ్ రాజ్ కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఉమ్మడి మేడిపల్లి మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు నోముల నరసింహారెడ్డి,చింతకింది లక్ష్మీపతి మాట్లాడుతూ సమాజంలో నాలుగో పిల్లర్ గా ఉన్న మీడియా జర్నలిస్టుపై మోహన్ బాబు దాడికి పాల్పడడం హేయమైన చర్యగా అభివర్ణించారు. గత కొంతకాలంగా మంచు కుటుంబంలో జరుగుతున్న వివాదాలను పరిష్కరించుకోవాలి కానీ వార్త వెళ్లిన వారిపై దాడులకు పాల్పడడం సరికాదని అన్నారు మీడియా పట్ల దురుసుగా ప్రవర్తించిన,దాడులకు పాల్పడిన వారి పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చట్టాలు తీసుకువచ్చి అమలు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మార్గం మహేశ్, నీలగిరి ప్రవీణ్ రావు,మామిడి ఆంజనేయులు,బక్కురి నరేశ్, వెల్మలపల్లి చిరంజీవి,కుందారపు ప్రభాకర్,ఎండి రహీం తదితరులు పాల్గొన్నారు

## మహేంద్ర హిల్స్ గురుకులంలో మంత్రి ఉత్తమ్ కుమార్

**సికింద్రాబాద్..** మహేంద్ర హిల్స్ లోని గురుకుల సాంఘిక సంక్షేమ పాఠశాల, వసతి గృహాన్ని తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కంటోన్మెంట్ శాసనసభ్యుడు శ్రీ గణేష్ ఆకస్మికంగా సందర్శించారు. గురుకుల పాఠశాలలో నూతనంగా కామన్ డైట్ మెనూ ను ప్రారంభించారు.అనంతరం గురుకుల పాఠశాల విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్న మంత్రి ఉత్తమ్ పాఠశాల మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం 25 లక్షల రూపాయలు ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేద మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తును బంగారు మాయం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. 8 సంవత్సరాల తర్వాత డైట్ మెనూ చార్జీలు 40 శాతం పెంచినట్లు, కాస్మోటిక్ కోసం 200 శాతం పెంపొందించినట్లు తెలిపారు. డైట్ మెనూ కాస్మెటిక్స్ పెంపు మూలంగా ప్రభుత్వానికి 470 కోట్ల అదనపు భారం పడుతుందని వెల్లడించారు. గురుకులాలతోపాటు ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్లో విద్యార్థులకు పౌష్టిక బలవర్ధక ఆహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు.

## విద్యార్థుల ఆరోగ్యం, ఎదుగుదలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**రాజన్న సిరిసిల్ల :** దూమల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లో కామన్ డైట్ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ ఒత్తిడి నుండి దూరం కావడానికి యోగా, మెడిటేషన్ అలవర్చుకోవాలి. విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి భోజనం చేసిన జిల్లా ఎస్పీ తరగతి గదులు కలియతిరిగి, విద్యార్థులతో ముచ్చటించి సమస్యలపై ఆరా, ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. ప్రతి హాస్టల్లో ఒకే రకమైన భోజనం అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా కామన్ డైట్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. గతంలో ఉన్న డైట్ చార్జీలు 8 సంవత్సరాల తర్వాత 40 శాతం ప్రస్తుత ప్రభుత్వం పెంచిందని, కాస్మోటిక్ చార్జీలను 16 సంవత్సరాల తర్వాత 200 శాతం పెంచిందన్నారు. పాఠశాలలో చదివే విద్యార్థుల ఎదుగుదల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం అత్యంత శ్రద్ధ వహిస్తుదన్నారు. విద్యార్థిని విద్యార్థులు చిన్నతనంలోనే ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకుని వాటి సాధనకు నిరంతరం కష్టపడాలని సూచించారు. కష్టపడితే ఏదైనా సాధించవచ్చని అందరూ తమ లక్ష్యాలను చేరుకుని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఒత్తిడి నుండి దూరం కావడానికి యోగ మెడిటేషన్ వంటివి అలవర్చుకోవాలి, విద్యార్థి దశలో సోషల్ మీడియా, గంజాయి వంటి వాటికి దూరంగా ఉండాలని, వాటి వలన జీవితాలు నాశనం అవుతాయన్నారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి ఎస్పీ భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృదం, ఎల్లారెడ్డిపేట్ సిఐ శ్రీనివాస్, ఎస్ఐ రమాకాంత్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యాలయాలను సందర్శించిన కలెక్టర్ మను చౌదరి



**సిద్దిపేట :** సంక్షేమ హాస్టల్లలో కొత్త డైట్ ఇంప్లిమెంటేషన్ కాస్మోటిక్ చార్జీల పెంపు ప్రారంభహోత్సవం కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తో కలిసి మిరుదొడ్డి మండలం అల్వాల్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాన్ని సందర్శించి గురుకుల విద్యాలయంలో పరిసరాలు, తరగతి గదులు, డార్మెంటరీ, కిచెన్ మరియు డైనింగ్ హాల్ ను సందర్శించి పరిశుభ్రతను, వంట సామాగ్రిని పరిశీలించారు. కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీని పరిశీలించి కంప్యూటర్ ల్యాబ్ ను ఉపయోగించి కంప్యూటర్ లో బేసిక్ పరిజ్ఞానంను అందించాలని, లైబ్రరీలో గొప్ప వ్యక్తుల బయోగ్రఫీబుక్స్ ను విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని సూచించారు.అనంతరం కొత్త డైట్ మెనూ చార్ట్ ను ప్రారంభించారు. ఈసందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. గురుకులాలు, సంక్షేమ హాస్టళ్ళలో నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం డైట్ చార్జీలు 40%, కాస్మోటిక్ చార్జీలు 200 % పెంచడం జరిగిందని అన్నారు. కొత్త డైట్ ప్రకారం రోజు వారిగా మెనూ రూపొందించడం జరిగిందని దీని ప్రకారం ఉదయం స్నాక్స్, బ్రేక్ఫాస్ట్, మధ్యాహ్నం లంచ్, సాయంత్రం స్నాక్స్, రాత్రి డిన్నర్ ను మెనూ ప్రకారం మాంసాహారంను నిర్ణిత రోజులలో పరిశుభ్రంగా వండి విద్యార్థులకు అందించడం జరుగుతుందని అన్నారు. దీని పర్యవేక్షణ కొరకు జిల్లా స్తాయి టాస్క్ ఫోర్స్ కమిటీని వేయడం జరిగిందని ఆ కమిటితో పాటు మండల ప్రత్యేక అధికారులు జిల్లా వ్యాప్తంగా పర్యవేక్షిస్తారని అన్నారు






# మాస్ అవతార్‌లో అల్లరి నరేష్..

## ఇంట్రెస్టింగ్‌గా 'బచ్చల మల్లి' ట్రైలర్

నటుడు అల్లరి నరేష్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'బచ్చల మల్లి' ఈ సినిమాకు సుబ్బు మంగాదేవి దర్శకత్వం వహిస్తుండగా.. హాస్యా మూవీస్  పతాకంపై రాజేశ్ దండా, బాలాజీ గుత్తా నిర్మిస్తున్నారు. విశాల్ చంద్రశేఖర్ సంగీతాన్ని సమకూర్చనున్నాడు. ఇందులో నరేష్‌కి జోడీగా అమృత అయ్యర్ కనిపించనుంది. ఈ మూవీని డిసెంబర్ 20న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. 1990 నేపథ్యంలో సాగే ఈ కథలో నరేష్ మాస్ అవతార్‌లో కనిపించబోతున్నాడు. తుని ప్రాంతంలో జరిగిన కొన్ని యదార్థ సంఘటనల స్ఫూర్తితో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారని మేకర్స్ తెలిపారు. నాంది తర్వాత మళ్లీ అలాంటి పవర్‌ఫుల్ రోల్‌లో నరేష్ కనిపించనుండడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. రావు రమేశ్, హరితేజ, ప్రవీణ్ తదితరులు ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# 'గేమ్ చేంజర్'లో చరణ్‌ని చూసి షాక్.. శ్రీకాంత్






గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ చేంజర్'. ఈ సినిమాను శ్రీమతి అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ అన్‌కాంప్రమైజ్డ్‌గా నిర్మించారు. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ఈ మూవీ జనవరి 10న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ అవుతోంది. ఈ క్రమంలో ముఖ్య పాత్రను పోషించిన శ్రీకాంత్ మీడియాతో చిత్ర విశేషాలను పంచుకున్నారు. ఆయన చెప్పిన సంగతులివే.. శంకర్ గారితో పని చేయాలని ప్రతీ ఒక్క ఆర్టిస్ట్‌కు ఉంటుంది. గేమ్ చేంజర్ కథ ఆయన ఫస్ట్ హాఫ్ చెప్పినప్పుడు ఈ పాత్రను నాకు ఎందుకు చెబుతున్నారా? అని అనుకున్నాను. సెకండాఫ్ చెప్పిన తరువాత ఈ పాత్రను కచ్చితంగా నేనే చేయాలని అనుకున్నాను. నా కారెక్టర్ అంత బాగా ఉంటుంది. గెటప్ కూడా చాలా కొత్తగా ఉంటుంది. ఈ ప్రోస్థటిక్ మేకప్‌కే నాలుగు గంటలు పట్టేది. శంకర్ గారి పనితనం గురించి నేను కొత్తగా చెప్పాల్సిన పని లేదు. ఆయన చాలా సహనంతో ఉంటారు. అనుకున్నది అనుకున్నట్టు వచ్చే వరకు టేక్స్ తీసుకుంటూనే ఉంటారు. ప్రతీ కారెక్టర్‌ను ఆయన నటించి చూపిస్తారు. నా పాత్రలో అన్ని రకాల ఎమోషన్స్ ఉంటాయి. చాలా సస్పెన్స్‌లు ఉంటాయి. అవన్నీ చెప్పొద్దని అన్నారు. గెటప్ వేసిన వెంటనే ఆ కారెక్టర్ తాలుకా షేడ్స్ అన్నీ వచ్చేస్తాయి. నా పాత్ర చాలా కొత్తగా ఉంటుంది. సినిమాకు చాలా ముఖ్యమైన కారెక్టర్. ఇంత మంచి అవకాశం రావడం అదృష్టం. ఎస్ జే సూర్య, జయరాం, సముద్రఖని, రామ్ చరణ్ ఇలా అందరితోనూ సీన్లు ఉంటాయి. ఎస్ జే సూర్య పాత్ర చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. సరిపోదా శనివారం పాత్రను మించేలా ఉంటుంది.




# నీ నుంచి ఎంతో స్ఫూర్తి పొందాను.. రానాకు సమంత బర్త్‌డే విషెస్

రానా దగ్గుబాటి పుట్టినరోజు నేడు. ఈ సందర్భంగా అభిమానులు ఆయనకు సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇదే సమయంలో సినీ సెలబ్రిటీలు సైతం రానాకు విషెస్ తెలుపుతున్నారు. ఈ క్రమంలో స్టార్ నటి సమంత  సైతం రానాకు ప్రత్యేకంగా బర్త్‌డే విషెస్ తెలియజేశారు. 'హ్యాపీ బర్త్ డే రానా. నువ్వు చేసే ప్రతి పనిలోనూ వంద శాతం ఫోకస్ పెడుతుంటావు. ఈ విషయంలో నీ నుంచి నేను ఎంతో స్ఫూర్తి పొందాను. నేను ఎప్పటికీ నీ అభిమానినే. దేవుడు ఆశీర్వాదులు నీకు ఎప్పుడూ ఉండాలి' అంటూ ఇన్‌స్టా వేదికగా పోస్టు పెట్టారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. కాగా, రానా ప్రస్తుతం సరికొత్త టాక్ షోతో ప్రేక్షకులను అలరిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే 'నం1 యారి' అంటూ ఓటీటీలో సందడి చేసిన రానా.. ఇప్పుడు 'ది రానా దగ్గుబాటి షో'  అనే పేరుతో అభిమానులను అలరిస్తున్నాడు. ఈ షో ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్‌లో నవంబర్ 23 నుంచి స్ట్రీమింగ్ అవుతోంది.

# మళ్ళీ టాప్‌లోకి శ్రీలీల.. 'కిస్సిక్' ఎఫెక్ట్

క్రేజీ టాలీవుడ్ హీరోయిన్ శ్రీలీల మళ్ళీ జోరు పెంచింది. పెళ్లి సందడితో తెరంగ్రేటం చేసిన ఈ బ్యూటీ 'ధమాకా' యూత్ హార్ట్స్ పేల్చేసింది. నెక్ట్స్ ఏకంగా 'గుంటూరు కారం'లో మహేష్ సరసన నటించి కెరీర్ పీక్ ని చూసింది. అనంతరం వరుస ఫ్లాప్ లతో డీలా పడింది. అయితే రీసెంట్ గా 'కిస్సిక్' సాంగ్ తో మెరిసిన ఆమె మరోసారి వరుస ఆఫర్లతో దూసుకుపోతుంది. ఇప్పటికే ఆమె సిద్ధు జొన్నలగడ్డ, రవితేజలతో సితార బ్యానర్ లో రెండు సినిమాలు సైన్ చేశారు. తాజాగా అఖిల్ అక్కినేనితో మరో సినిమాని ఆమె సితార బ్యానర్ లో సైన్ చేశారు. ఈ సినిమాకి వినరో భాగ్యము విష్ణుకథ సినిమా డైరెక్టర్ తెరకెక్కించనున్నారు. ఈ సినిమాని సితారతో పాటు అన్నపూర్ణ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించనున్నాయి. అలాగే నాగ చైతన్యతో విరూపాక్ష డైరెక్టర్ తెరకెక్కిస్తున్న సినిమాలో కూడా శ్రీలీలే యాక్ట్ చేయనుంది. ఏది ఏమైన 'కిస్సిక్' సాంగ్ తో శ్రీలీల కెరీర్ లో మళ్ళీ జోష్ పెరిగింది. మరోవైపు ఆమె ఇటీవల బాలయ్య ఆన్‌స్టాపబుల్ షోలో సందడి చేశారు. ఆమె మాట్లాడుతూచిన్నప్పుడు అమ్మ నన్ను ఎప్పుడూ ఏదో ఒక వ్యాపకంతో బిజీగా ఉంచేది. ఎప్పుడూ చదువుకోమని చెప్పేది. ఇంటికి ఎవరైనా బంధువులు వస్తే.. అమ్మ పెడుతున్న కండీషన్స్ వాళ్లకు చెప్పి బాధపడేదాన్ని. అమ్మ అంత క్రమశిక్షణతో పెంచడం వల్లే ఇప్పుడు ఈస్థాయిలో ఉన్నాను. అందుకు గర్వంగా ఉంది. నా కోసం అమ్మ 20 సంవత్సరాల జీవితాన్ని త్యాగం చేసింది అని శ్రీలీల భావోద్వేగానికి గురైంది. ప్రస్తుతం ఈ ఎపిసోడ్ ఆహా లో స్ట్రీమింగ్ అవుతుంది.



Ediited Printed & Published Mekkonda Premraj  on behalf MPR publications and Printed  RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,